# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
5-9-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:163

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# కొండా సురేఖ స్వయంకృతాపరాధం!

**చేజేతులా మంత్రి పదవిని వదులుకున్న వైనం**

**ముమ్మాటికి తప్పిదం అంటున్న విశ్లేషకులు**

**సోషల్ మీడియాలో త్వరలో నిర్ణయం అంటూ ప్రకటన**

తెలంగాణ మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ కు గురయ్యారు కొండా సురేఖ. అయితే ఆమె ఈరోజు సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. ది వెయిట్ ఈజ్ ఓవర్.. త్వరలోనే ఒక నిర్ణయం అంటూ చేసిన పోస్టు వైరల్ అవుతోంది. అసలు ఆమె దేనికోసం నిరీక్షించారు. ఆ నిరీక్షణ ఫలించి సాధించిందేమిటనే ప్రశ్న సహజంగానే అందరిలోనూ వినిపిస్తోంది.



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** క్యాబినెట్ నుంచి ప్రాధాన్యత కలిగిన మంత్రి పదవిని కోల్పోవడం, కాంగ్రెస్ పార్టీలో ఉండలేని పరిస్థితి తెచ్చుకోవడం కోసం ఆమె నిరీక్షించినట్లుగా ఆ పోస్ట్ ఉంది.

- మిగతా 3వ పేజీలో



## ఆకాశ నేత్రం

**జీఎస్ఎల్వీ-ఎఫ్ 17 ప్రయోగం విజయవంతం**

శ్రీహరికోట: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరోసారి చరిత్ర పుటల్లోకి ఎక్కింది. దేశంలో తొలిసారిగా జియో- ఆర్బిట్‌లోకి ఇమేజింగ్ ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. 2,300 కిలోలకుపైగా బరువున్న ఈ ఉపగ్రహాన్ని జీఎస్ఎల్వీ

- మిగతా 2వ పేజీలో

# స్నేహమా? వైరమా?




**కాంగ్రెస్ సీనియర్లకు సీఎం రేవంత్ గట్టి హెచ్చరిక**

**సహకరిస్తే అండగా ఉంటా**

**లేకుంటే సురేఖ గతి తప్పదు**

**పరోక్ష సంకేతాలు పంపిన తెలంగాణ ముఖ్యమంత్రి**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీలో ఎలాగైనా మాట్లాడవచ్చు.. ఏదైనా మాట్లాడవచ్చు. అక్కడ అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ. అయితే తెలంగాణలో ప్రస్తుతం మాత్రం ఆ సీన్ లేదు. నాయకత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే కొండా సురేఖకు ఎదురైన పరిస్థితి ఉంటుంది. చివరకు పార్టీలో సీనియర్ నేత అయిన చిన్నారెడ్డికి సైతం తెలిసి వచ్చింది అదే.

అయితే దీనికి కారణం మాత్రం రేవంత్ రెడ్డి. కాంగ్రెస్లో ఒక సంస్కృతి నడిచేది. పదవుల కోసం హై కమాండ్ ను ఇట్టే ఒత్తిడికి గురి చేయవచ్చు. పదవులు పొందవచ్చు అనే నమ్మకం బలంగా ఉండేది. కానీ సీఎం రేవంత్ వచ్చిన తర్వాత ఆ తరహా ఒత్తిడి రాజకీయాలు కాంగ్రెస్ పార్టీలో పని చేయడం లేదు.

- మిగతా 3వ పేజీలో



## సురేఖపై చర్య తీసుకున్నారు..

**మరి పొంగులేటిపై ఎందుకు మౌనం?: హరీశ్ రావు**

**22ఏ భూములపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హరీశ్**

**కాగజ్‌నగర్‌లో 42,867 ఎకరాల ప్రస్తావన**

**రైతులతో కలిసి అసెంబ్లీ ముట్టడికి హెచ్చరిక**

2లో



# ఆ దూకుడు.. సాటెవ్వడు!



**రేవంత్ లో ఆ ఫైర్ తగ్గిందంటున్న అసదుద్దీన్**

**మునుపటిలా జనాల్లోకి వచ్చి గర్జిస్తే మళ్లీ మాస్ ఇమేజ్**

**తెలంగాణ ముఖ్యమంత్రి కి ఎంఐఎం అధినేత కీలక సూచన**

మిగతా 2లో

క్రమశిక్షణ విషయంలో

## రాజీ లేదు

**కొండా సురేఖపై వేటు.. మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు**

**సురేఖ పార్టీలోనే కొనసాగాలని వ్యాఖ్య**

**భవిష్యత్తులోనూ బీసీలకు కాంగ్రెస్**

**సముచిత ప్రాధాన్యత ఇస్తుంది: టీపీసీసీ అధ్యక్షుడు**

- మిగతా 3వ పేజీలో

# ఇక కాంగ్రెస్‌లో బెదిరింపులు ఉండవు!


**ప్రజాస్వామ్యం పేరుతో ఇష్టారాజ్యంగా మాట్లాడితే కుదరదు**

**కొండా సురేఖ ఎపిసోడ్ తో సీనియర్లకు కళ్లెం వేసిన రేవంత్**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో గత కొంతకాలంగా అంతర్గత ప్రజాస్వామ్యం పేరుతో సాగిన కార్యకలాపాలకు బ్రేక్ పడింది. ప్రజాస్వామ్య సైడ్ ఎఫెక్టులు, బహిరంగ విమర్శలకు ముగింపు పలికేలా అధిష్టానం తీసుకుంటున్న చర్యలు సంచలనం రేపుతున్నాయి.



2లో




# విజయనగరం జడ్పీ పీఠంపై వారసుల గురి

**కూటమి పార్టీ నుంచి మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు కుమారు మల్లిక్ నాయుడు ఆసక్తి**

**అదే బాటలో పయనిస్తున్న మాజీ మంత్రి, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స కుమార్తె అనూష**

**వారసులకు బలమైన ఆరంభాన్ని అందించేందుకు నేతల తీవ్రస్థాయిలో ప్రయత్నాలు**

**గత ఎన్నికల్లో చీపురుపల్లి నుంచి పోటీ పడిన బొత్స, కళా**

**తొలిసారి ముఖాముఖీ పోరులో విజయం సాధించిన కళా వెంకటరావు**

**ఈసారి బరిలోకి వారసులను దించుతుండడంతో సర్వత్రా నెలకొన్న ఆసక్తి**

3లో

రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీంతో ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న నాయకులు గ్రౌండ్ సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ప్రముఖ జిల్లాలపై స్థానిక సంస్థల పోరు ఎలా ఉంటుందన్న ఆసక్తి నెలకొంది. అందులో ప్రధానమైనది విజయనగరం జిల్లా అని చెప్పవచ్చు. ఎందుకంటే ఇక్కడ ఇద్దరు సీనియర్ నాయకులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారసులను బరిలో దించేందుకు



# కేసీఆర్ చాలా మంచోడు

**హుందాగా రిసీవ్ చేసుకునేవారు**

**కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు**

హైదరాబాద్: మంత్రివర్గం నుంచి బర్తరఫ్‌కు గురైన కొండా సురేఖ వరుస ఇంటర్వ్యూలతో కాంగ్రెస్ సర్కార్‌పై, పార్టీ అంతర్గత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు.

# రాబోయే రోజుల్లో వీటిదే హవా.. కేటీఆర్

**ఆన్‌లైన్ కార్యకలాపాలు పెరుగుతున్న కొద్దీ డేటా నిల్వకు భారీ డిమాండ్**

**ఏఐ, సర్వర్ టెక్నాలజీ, డేటా మేనేజ్‌మెంట్‌లో భవిష్యత్ అవకాశాలు విస్తృతం**

**హైదరాబాద్‌లో కాన్‌స్టర్ సొల్యూషన్స్ కొత్త కార్యాలయం ప్రారంభం**

హైదరాబాద్: మొబైల్ వినియోగం, డిజిటల్ కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో భారీ మొత్తంలో సమాచారం పుట్టుకొస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



## కొండా సురేఖ తదుపరి అడుగు ఎటువైపు?

**వైరల్ పోస్టులపై మాజీ మంత్రి కీలక వివరణ**

**తన పేరుతో చక్కర్లు కొడుతున్న ప్రచారాన్ని ఖండించిన కొండా సురేఖ**

**కాంగ్రెస్‌కు దూరమయ్యే ప్రసక్తే లేదని స్పష్టత**

**అధికారిక ఖాతాల సమాచారాన్నే పరిగణనలోకి తీసుకోవాలని సూచన**





# స్నేహమా? వైరమా?

(మొదటి పేజీ తరువాయి)

మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీ, క్షేత్రస్థాయి నిర్ణయాల్లో సొంత పార్టీ నేతల నుంచి వస్తున్న ఒత్తిడికి ఆయన తలొగ్గడం లేదు. అసమ్మతని ఆసరాగా చేసుకుని తనను కట్టడి చేయాలనుకునే వారికి తాను లొంగేదీ లేదని.. ఇలాంటి ప్రయత్నాలు ఎదురు తిరుగుతాయని సురేఖ ఎపిసోడ్ ద్వారా రేవంత్ నేరుగా సంకేతం పంపారు.

**బెదిరిస్తే బెదరను..**

బెదిరిస్తే పనులు జరగవు.. స్నేహంగానే ఉంటేనే అని రేవంత్ ప్రకటించడం వెనుక పెద్ద రాజకీయమే ఉంది. ఒకవైపు కఠినమైన హెచ్చరిక చేస్తూనే.. మరోవైపు సమన్వయానికి తలుపులు తెరిచే ముంచే వ్యూహం అది. తాను ఏకపక్షంగా వ్యవహరించడం లేదని.. నమ్మకంగా ఉండే వారితో, పార్టీపై విధేయతతో కట్టుబడే వారితో కలిసి సాగేందుకు సిద్ధంగా ఉన్నానని సంకేతం ఇచ్చారు. పార్టీలో ముఖ్యమంత్రి పదవిని లేదా క్యాబినెట్ పదవులను టార్గెట్ చేస్తూ వ్యాఖ్యలు చేసే నేతలకు బెదిరింపు ధోరణి వీడి సహకరిస్తేనే గుర్తింపు లభిస్తుంది అని తేల్చి చెప్పారు రేవంత్.

**కఠిన సందేశమే**

సాధారణంగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో



ముఖ్యమంత్రులు ఇంతగా కఠిన సందేశం ఇవ్వరు. కానీ రేవంత్ ఆ స్థాయిలో స్పందించారంటే ఆయనకు ఢిల్లీలోని కాంగ్రెస్ హై కమాండ్ నుంచి సంపూర్ణ మద్దతు ఉందనేది స్పష్టం అవుతుంది. అందుకే రేవంత్ స్నేహంగా ఉంటూ పనులు చేయించుకుంటారా? లేకుంటే బెదిరించి చేతులు కాల్చుకుంటారా అని తేల్చి చెప్పడం ద్వారా.. కాంగ్రెస్ సీనియర్ నేతలకు గట్టి హెచ్చరికలు పంపారు. రాబోయే రెండేళ్లలో తనతో మంచిగా ఉంటే మంచిగా వెళ్తాను. లేకుంటే మాత్రం వేటు వేస్తానని స్పష్టమైన హెచ్చరికలు పంపారు. అదే సమయంలో తనకు ఎటువంటి గ్రూపులు లేవు అని తేల్చి చెప్పారు. మొత్తానికి అయితే తెలంగాణ కాంగ్రెస్పై పూర్తి సాధించే పనిలో ఉన్నారు సీఎం రేవంత్. చూడాలి ఎంతవరకు సక్సెస్ అవుతారో...

# ఆ దూకుడు.. సాటెన్నడు!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** సీఎం రేవంత్ మునుపటి దూకుడు ప్రదర్శించనున్నారా? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాదిరిగా ప్రత్యర్థులను చీల్చి చెండాడనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇటీవల జరుగుతున్న పరిణామాలతో రేవంత్ రాజకీయ దూకుడు తగ్గింది అని అనిపించింది. గతంలో ఉన్న ఫైర్ ఆయనలో తగ్గింది. ప్రత్యర్థులకు అదే వరంగా మారింది. ఇప్పుడు మునుపటి రేవంత్ రావాల్సిన ఆవశ్యకత ఏర్పడిందంటూ సన్నిహితులు సలహా ఇస్తున్నారు. వచ్చే రెండేళ్లలో అదే దూకుడు కనబరచాలని సూచిస్తున్నారు.

**పూర్తి భిన్న వైఖరి..**

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు.. తరువాత పరిస్థితులు చూస్తే మాత్రం పూర్తి భిన్నం. తనదైన శైలి వాగ్దాటి, దూకుడుతో కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చిన రేవంత్ రెడ్డి.. ముఖ్యమంత్రి పీఠం అధిష్టించిన తర్వాత తన సహజ సిద్ధమైన రాజకీయం తగ్గించారు. ఈ లోపాన్ని గుర్తించారు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ. కెసిఆర్ హయాంలో రేవంత్ దూకుడును అంచనా వేసింది కూడా ఆయనే. ఆయనను కంట్రోల్ చెయ్యకపోతే ఇంటికి వెళ్తారని నేరుగా కేసీఆర్కు అసదుద్దీన్ చెప్పారు. ఇప్పుడు అదే అసదుద్దీన్ సీఎం రేవంత్ కు కీలక సూచనలు ఇచ్చారు. మీలో ఆ పాత ఫైర్, దూకుడు కాస్త తగ్గింది. మళ్లీ ప్రజల్లోకి రండి. ప్రజలు మిమ్మల్ని ఆదరిస్తారు అని సలహా ఇచ్చారు. అయితే ఇదేదో సాధారణ ఎంపీ చెబుతున్న మాట కాదు. రేవంత్ పొలిటికల్ గ్రాఫ్ ను గమనిస్తున్న వారు ఇట్టే ఈ మాట చెప్పగలరు.

**బాధ్యతల భారం..**

రేవంత్ అధికార పీఠం ఎక్కిన తర్వాత పాలనాపరమైన బాధ్యతలు, బడ్జెట్ నిర్వహణ, పాలనాపరమైన ఒత్తిళ్లు, ఐదు గ్యారెంటీ ల అమలుపై దృష్టి పెట్టడంతో రేవంత్ రెడ్డి రాజకీయంగా కొంత రక్షణాత్మక వైఖరిలోకి వెళ్లారనేది వాస్తవం. పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు కెసిఆర్ ప్రభుత్వంతో పాటు ఆయన కుటుంబం పై దాడి చేసిన తీరుతో పోలిస్తే... ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్నందున కేవలం ఫైళ్ళ సంతకాలు, అధికారిక పర్యటనలకే ప్రాధాన్యమిస్తున్నారు. ఈ బాధ్యతల బరువు రేవంత్ సహజ రాజకీయాన్ని కాస్త పక్కకు పెట్టింది.

**మాస్ ఇమేజ్ కు అదే కారణం..**

రేవంత్ రెడ్డిలో ఉన్న ఆ దూకుడు ఆయనకు మాస్ ఇమేజ్ తెచ్చిపెట్టింది. ఇప్పుడు అదే దూకుడు తగ్గడం వల్ల రాజకీయంగా కొంత నష్టం జరుగుతోంది. మరోవైపు జాతీయ పార్టీ అయిన బిజెపి సైతం యుద్ధం ప్రకటిస్తోంది. గులాబీ పార్టీ సైతం దూకుడు ప్రదర్శిస్తోంది. ఆ రెండు పార్టీలు పోస్టర్ల యుద్ధం, ప్రెస్మీట్లతో విరుచుకుపడుతున్నాయి. కానీ రేవంత్ తన మార్కు కౌంటర్ అటాక్ చేయలేకపోతున్నారు. ఇది ప్రత్యర్థులకు అవసరమైన మైలేజ్ ఇస్తోందనే భావన కాంగ్రెస్ శ్రేణుల్లో ఉంది. అయితే రేవంత్ కు ఇప్పుడు సన్నిహితుడిగా మారిపోయారు అసదుద్దీన్. ఆయన తాజాగా చేసిన సూచన రేవంత్ కు నిజంగా హెచ్చరిక. కచ్చితంగా మునుపటిలా ఆయన జనాల్లోకి వచ్చి దూకుడు కనబరిస్తే మాత్రం తప్పకుండా మాస్ ఇమేజ్ మళ్లీ సొంతం అవుతుంది. ప్రత్యర్థులకు నిద్ర పట్టని విధంగా మారుతుంది.

# సురేఖపై చర్య తీసుకున్నారు..

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్ :** రాష్ట్రంలో 22ఏ భూముల అంశాన్ని ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. మంత్రి కొండా సురేఖపై చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. నిషేధిత భూముల వ్యవహారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇద్దరి మధ్య ఉన్న సంబంధం ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. పేదలు, రైతుల పట్టా భూములను 22ఏ జాబితాలో చేర్చడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యంగా కాగజ్‌నగర్ నియోజకవర్గంలో 42,867 ఎకరాల పట్టా భూములు నిషేధిత జాబితాలో చిక్కుకున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించి అర్హులైన రైతుల



భూములను జాబితా నుంచి తొలగించాలని కోరారు. రైతుల భూ సమస్యల విషయంలో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్న తీరుపైనా హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి సొంత నివాసానికి సంబంధించిన భూమి కూడా 22ఏ పరిధిలోకి వచ్చిందని, ఆంక్షలు తొలగించుకున్నారని ఆయన ఆరోపించారు. అదే విధంగా సామాన్యుల భూముల విషయంలో ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. 22ఏ జాబితాలో భూములు ఉండటంతో బ్యాంకుల నుంచి రుణాలు పొందలేక రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తమ భూముల గురించి ప్రశ్నిస్తున్న రైతులను కబ్జాదారులుగా పేర్కొనడం సరికాదని, ఆ వ్యాఖ్యలకు సీఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యను పరిష్కరించకపోతే రాష్ట్రంలోని బాధిత రైతులను సమీకరించి అసెంబ్లీ ముట్టడి చేపడతామని హరీశ్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనలో భూముల చుట్టూ రాజకీయాలు సాగుతున్నాయని విమర్శిస్తూ.. ఇది 'ఇందిరమ్మ రాజ్యమా? లేక కబ్జాల రాజ్యమా?' అని ప్రశ్నించారు.

# ఇక కాంగ్రెస్‌లో బెదిరింపులు ఉండవు!

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించారనే కారణంతో మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించారు. సీనియర్ నేత చిన్నారెడ్డి పై వేటు వేశారు. దీంతో ఒక్కసారిగా కాంగ్రెస్ వర్గాల్లో కుదుపు. ఇప్పటివరకు రేవంత్ రెడ్డిని బలహీనమైన ముఖ్యమంత్రిగా, సొంత పార్టీ నేతలనే కంట్రోల్ చేయలేకపోతున్నారని విమర్శించిన వారికి స్పష్టమైన సమాధానం ఇచ్చింది హై కమాండ్. మంత్రి స్థాయి నేతనైనా సరే పదవి నుంచి తప్పించడంలో సీఎం రేవంత్ రెడ్డి తన పట్టును నిరూపించుకున్నారు.

**:ఆ మాటలకు చెల్లు చీటీ..**

ఎక్కడి నుంచో వచ్చాడు.. సీఎం పదవిని తన్నుకుపోయాడు.. మేం దశాబ్దాలుగా కాంగ్రెస్కు సేవలు చేసాం.. కాంగ్రెస్ అంటే మేము అని విర్రవీగుతూ.. బెదిరింపులకు దిగుతూ.. హై కమాండ్ పెద్దలు మా చేతిలో ఉన్నారని చెబుతూ మాటలు చెప్పిన సీనియర్లకు షాక్ తగిలింది. సీఎం రేవంత్ సాధారణ వ్యక్తి కాదు అని.. ఆయనకు పై స్థాయిలో పలుకుబడి ఉందని.. సురేఖ ఎపిసోడ్తో అందరికీ అర్థమయింది.

**కోమటిరెడ్డి కి గట్టి సవాల్..**

ఇకముందు పార్టీ పరిణామాలపై, అంతర్గత వ్యవహారాలపై మాట్లాడడానికి, విమర్శలు చేయడానికి ఒక అడుగు వెనక వేయక తప్పదు. ఇప్పటివరకు ఏదేదో మాట్లాడిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వంటి సీనియర్ నేతలు కూడా తప్పుడు మాటలు ఆడాలంటే ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాల్సి ఉంటుంది. ఒక బలమైన క్రమశిక్షణ మార్గదర్శకత్వం ముందు తలవంచక తప్పదు. నోరు ఎత్తితే పదవులకు ముప్పు వస్తుందని భయాన్ని కల్పించడంలో సీఎం రేవంత్ సక్సెస్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీకి సొంత పార్టీ నుంచే ముప్పు ఎక్కువ. ఆ ముప్పును పసిగట్టి దూకుడు కలిగిన నేతలను కట్టడి చేయగలిగారు రేవంత్.

# ఆకాశ నేత్రం

(మొదటి పేజీ తరువాయి)

రాకెట్ ద్వారా నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. మిషన్‌లో పాల్గొన్న ఓ సీనియర్ శాస్త్రవేత్త అభివర్ణించినట్లుగా 'ఆకాశంలో కన్ను'గా అభివర్ణిస్తున్న ఈ ఉపగ్రహం రియల్ టైమ్ చిత్రాలను అందించనుంది. వ్యవసాయం, విపత్తుల నిర్వహణ తదితర రంగాల్లో దేశానికి ఇది ఎంతగానో ఉపయోగపడనుంది. ఈవోఎస్-05 ఉపగ్రహాన్ని ప్రయోగించిన సుమారు 18 నిమిషాల తర్వాత ఉద్దేశించిన సబ్ జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో విజయవంతంగా ప్రవేశపెట్టినట్లు ఇస్రో ప్రకటించింది.

**'గూఢచారి ఉపగ్రహం' కాదు**

ఈవోఎస్-05ను 'గూఢచారి ఉపగ్రహం'గా పేర్కొంటూ వస్తున్న ఊహాగానాలను అంతరిక్ష సంస్థ తోసిపుచ్చింది. స్పై అనేది ప్రతికూల పదమని ఇస్రో చైర్మన్ నారాయణన్ అన్నారు. ఈవోఎస్-05ను భారత్‌ను నిరంతరం స్కాన్ చేసి, పరిశీలించేందుకు రూపొందించిన బహుముఖ ప్రయోజన వేదికగా ఆయన పేర్కొన్నారు. ఇది అందించే డేటా దేశ పౌరుల భద్రత, రక్షణను నిర్ధారించేందుకు ఉపయోగపడుతుందని, ఈ ఉపగ్రహాన్ని తొమ్మిదేండ్ల పాటు పనిచేసేలా రూపొందించారని తెలిపారు. 'జీఎస్ఎల్వీ ఎఫ్-17' వాహనం అధునాతన ఈఓఎస్-05 జియో ఇమేజింగ్ ఉపగ్రహాన్ని ఉద్దేశించిన కక్ష్యలోకి ప్రవేశపెట్టిందని ప్రకటించడానికి చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం అనేక భూ పరిశీలన ఉపగ్రహాలు లో ఎర్త్ ఆర్బిట్(ఎల్ఈవో)లో పనిచేస్తున్నాయి. అయితే ఈవోఎస్-05 భూమికి సుమారు 36,000 కిలోమీటర్ల ఎత్తులో ఉండే జియోసింగ్రోనస్ ఆర్బిట్‌లోకి చేరనుంది. ఆ ఎత్తులో ఉపగ్రహం భూమి భ్రమణ వేగంతో సమానంగా ప్రయాణిస్తుంది. దీనికి ముందు బుధవారం రాత్రి 23:30 గంటలకు ప్రారంభమైన 27 గంటల కౌంట్‌డౌన్ సజావుగా ముగిసిన అనంతరం రాకెట్ శుక్రవారం తెల్లవారుజామున 2: 55 గంటలకు సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి నిర్ణీత సమయానికి దూసుకెళ్లింది. 2026లో ఇస్రోకు ఇది తొలి విజయవంతమైన ప్రయోగం. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్‌షా తదితరులు ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు.

## సురేఖపై చర్య తీసుకున్నారు..

ఈ క్రమంలో ఓ ప్రముఖ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఆమె ప్రశంసల వర్షం కురిపించడం... ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో బీఆర్ఎస్‌లో ఉన్న సమయంలో కేసీఆర్ వ్యవహారశైలి ఎలా ఉండేదన్న ప్రశ్నకు సురేఖ స్పందిస్తూ... "కేసీఆర్ గారు చాలా మంచి వ్యక్తి. తమను ఎప్పుడు కలిసినా ఎంతో గౌరవంగా, హుందాగా రిసీవ్ చేసుకునేవారు" అని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీలో పనిచేసినన్ని రోజులు కేసీఆర్‌తో తమకు ఎలాంటి విభేదాలు రాలేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం అడిగిన వెంటనే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. నాడు కొండా మురళికి ఎమ్మెల్సీ పీఠం దక్కకుండా పార్టీలోని కడియం శ్రీహరి వంటి కొందరు సీనియర్ నేతలు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, కానీ కేసీఆర్ స్వయంగా జోక్యం చేసుకుని మిగిలిన వారి నామినేషన్లను ఉపసంహరింపజేసి మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా చూశారని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తీవ్ర అసంతృప్తితో, బర్తరఫ్ వేటుతో బయటకు వచ్చిన కొండా సురేఖ.. కేసీఆర్ పాలనను, ఆయన వ్యక్తిత్వాన్ని పొగడ్తలతో ముంచెత్తడం వెనుక రాజకీయ ప్రాధాన్యత ఉందనే విశ్లేషణలు మొదలయ్యాయి. కేసీఆర్‌పై సురేఖ చేసిన సానుకూల వ్యాఖ్యల నేపథ్యంలో కొండా దంపతులు కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి... బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందా? అనే ప్రచారం జోరందుకుంది.

## రికార్డు సృష్టించిన ఇటలీ ప్రధాని..

న్యూఢిల్లీ: ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ఆ దేశ రాజకీయ చరిత్రలో ఒక అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. యుద్ధానంతర ఇటలీ చరిత్రలో అత్యధిక కాలం నిరంతరాయంగా ప్రధానిగా పనిచేసిన వ్యక్తిగా ఆమె నిలిచారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. మెలోనీని 'నా స్నేహితురాలు' అని సంబోధిస్తూ, ఆమె నాయకత్వంపై ఇటలీ ప్రజలకు ఉన్న విశ్వాసానికి ఈ మైలురాయే నిదర్శనమని ప్రశంసించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా మోదీ స్పందిస్తూ.. "ఇటలీ యుద్ధానంతర చరిత్రలో సుదీర్ఘకాలం ప్రధానిగా కొనసాగుతున్న నా స్నేహితురాలు జార్జియా మెలోనీకి అభినందనలు. ఈ విజయం ఆమె నాయకత్వంపై ఇటలీ ప్రజలు ఉంచిన నమ్మకానికి, విశ్వాసానికి ప్రతీక" అని పేర్కొన్నారు. భారత్-ఇటలీ మధ్య 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' బలోపేతం కావడంలో మెలోనీ స్నేహం కీలక పాత్ర పోషించిందని మోదీ అన్నారు.

# రాబోయే రోజుల్లో వీటిదే హవా.. కేటీఆర్

కేటీఆర్ అన్నారు. ఈ సమాచారాన్ని భద్రపరచడం, అవసరమైనప్పుడు అందుబాటులోకి తీసుకురావడం కోసం అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అవసరమవుతుందని పేర్కొన్నారు. డేటా నిర్వహణ, కృత్రిమ మేధ, సర్వర్ వ్యవస్థలు, డిజిటల్ కంటెంట్ వంటి విభాగాలు భవిష్యత్తులో విస్తృత అవకాశాలకు కేంద్రంగా మారనున్నాయని తెలిపారు. హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఫీనిక్స్ ప్రిజ్మా భవనంలో కాన్‌స్టర్ సొల్యూషన్స్ ఏర్పాటు చేసిన నూతన కార్యాలయాన్ని శుక్రవారం కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం కంపెనీ ప్రతినిధులు, ఉద్యోగులతో ఆయన ముచ్చటించారు. ప్రస్తుతం ప్రజలు సమాచారాన్ని పొందుతున్న తీరులో విప్లవాత్మక మార్పులు వచ్చాయని కేటీఆర్ వివరించారు. గతంలో పత్రికలు, ఇతర సంప్రదాయ మాధ్యమాల ద్వారా వార్తలు, సమాచారాన్ని తెలుసుకునేవారని.. ఇప్పుడు స్మార్ట్‌ఫోన్లలో నిరంతరం కొత్త కంటెంట్‌ను వీక్షిస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా యువతలో డిజిటల్ కంటెంట్ వినియోగం గణనీయంగా పెరిగిందన్నారు. ప్రతి ఆన్‌లైన్ చర్యతో కొత్త సమాచారం సృష్టి అవుతున్నందున దాన్ని నిల్వ చేయడానికి భారీ మౌలిక సదుపాయాలు అవసరమవుతున్నాయని తెలిపారు. డేటా సెంటర్లు, సర్వర్లు, నిర్వహణ వ్యవస్థలు, ఏఐ ఆధారిత పరిష్కారాల అవసరం రానున్న కాలంలో మరింత పెరుగుతుందని చెప్పారు. ఈ రంగంలో పనిచేస్తున్న సంస్థలు పరస్పర సహకారంతో వినూత్న పరిష్కారాలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. టెక్నాలజీ పరిశ్రమ గత రెండు దశాబ్దాల్లో ఎన్నో మార్పులను చూసిందని కేటీఆర్ పేర్కొన్నారు. అమెరికాలో సుమారు ఏడేళ్లపాటు కార్పొరేట్ రంగంలో పనిచేసిన సమయంలో ఎదురైన అనుభవాలను ఉద్యోగులతో పంచుకున్నారు. వివిధ దేశాల్లోని క్లయింట్లతో సమన్వయం చేసుకోవడం, వేర్వేరు సమయాల్లో విధులు నిర్వహించడం వంటి అంశాలు సవాళ్లతో కూడుకున్నప్పటికీ.. టెక్ రంగం మంచి కెరీర్ అవకాశాలను అందిస్తుందని చెప్పారు. హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ టెక్నాలజీ, వాణిజ్యం, ఆర్థిక సేవలకు అనుకూల కేంద్రంగా ఎదుగుతోందని కేటీఆర్ అన్నారు. ఇక్కడ కొత్త సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించడం నగర ఆర్థిక, వ్యాపార వాతావరణానికి మరింత బలం చేకూరుస్తుందని పేర్కొన్నారు. కాన్‌స్టర్ సొల్యూషన్స్ యాజమాన్యం, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# కొండా సురేఖ స్వయంకృతాపరాధం!



(మొదటి పేజీ తరువాయి)

ఇదే మంత్రి పదవి, ఇదే గౌరవం కావాలి అనుకుంటే ఆమె మరో రెండు సంవత్సరాలు వేచి చూడక తప్పదు. అప్పటికి ఆమె చేరే పార్టీ అధికారంలోకి రావాలి.. మంత్రి పదవి ఇవ్వాలి.. అలా జరిగితేనే ఆమెకు కొంత ఉపశమనం. అనవసరంగా కాంగ్రెస్ పార్టీలో మంచి స్థితిని వదులుకొని స్వయంకృతాపరాధానికి పాల్పడ్డారు అనేది విశ్లేషకుల మాట.

**కుమార్తె అనుచిత ప్రవర్తన..**

కొండా దంపతుల రాజకీయ వైఫల్యానికి వారి కుమార్తె కొండా సుస్మిత పటేల్ చేస్తున్న అనాలోచిత వ్యాఖ్యలు, నిర్ణయాలు ప్రధాన కారణమన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి పై బహిరంగంగా ఆరోపణలు చేయడం, నియోజకవర్గాల్లో పోటీ చేసేది తామే అంటూ ప్రకటించుకోవడం పార్టీ క్రమశిక్షణ పరిమితులను దాటేసినట్టు అయ్యింది. కుమార్తె పై మితిమీరిన ప్రేమతో.. ఆమె చేస్తున్న రాజకీయ వ్యూహాల లోపాలను సరిదిద్దకపోగా.. కొండా సురేఖ కూడా ఆ వ్యాఖ్యలను సమర్థిస్తూ రావడం వల్ల.. చివరకు దంపతులిద్దరూ రాజకీయంగా తీవ్ర మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తోంది.

**పార్టీలో ఉండలేరు..**

అయితే సోషల్ మీడియాలో బాధ్యతాయుతమైన వ్యక్తిగా ఉంటూ కొండా సురేఖ అటువంటి పోస్టులు పెట్టడం ఏమిటనే ప్రశ్న వినిపిస్తోంది. అయితే సోషల్ మీడియా హ్యాండిల్ ని కూడా ఆమె కుమార్తె చూస్తున్నట్లు అర్థం అవుతోంది. మంత్రి పదవి పోగొట్టుకున్నారు. కచ్చితంగా సొంత పార్టీలో ఉండలేరు. వేరే పార్టీలోకి వెళ్లక తప్పని అనివార్య పరిస్థితి. ఇప్పుడు వారి ముందు ఉన్న ఏకైక ఆప్షన్ బిజెపి. స్వయంగా అధికారాన్ని, మంత్రి హోదాను చేజేతులారా జారవిడుచుకున్న తర్వాత.. ఇప్పుడు సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టులు పెట్టినా.. ఏం చెప్పినా పొందే ప్రయోజనం శూన్యం అన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. రాజకీయ అనుభవం ఉన్న కొండా దంపతులు ఈ విధంగా వ్యవహరించడం ఏంటనేది విశ్లేషకుల మాట.

# బెంగాల్ ప్రభుత్వ సలహాదారుగా మిథున్ చక్రవర్తి

పశ్చిమ బెంగాల్: పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి సాంస్కృతిక సలహాదారు (కల్చరల్ అడ్వైజర్)గా బాలీవుడ్ ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తి నియమితుడయ్యారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సువేందు అధికారి శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. కోల్‌కతా శివారులోని న్యూ టౌన్‌లో 'ఉత్తమ్ కుమార్ ఫిలిం సెంటర్' నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం సువేందు అధికారి మాట్లాడుతూ.. రూ.25 కోట్ల వ్యయంతో ఈ ఫిలిం సెంటర్‌ను నిర్మిస్తున్నామని, ఇందుకు అవసరమైన నిధులను రాష్ట్ర సమాచార, సాంస్కృతిక శాఖ ఇప్పటికే మంజూరు చేసిందని తెలిపారు. ఫిలిం సెంటర్ డిజైన్‌ను ఖరారు చేసే బాధ్యతను పూర్తిగా బెంగాలీ సినీ రంగ నిపుణులకే అప్పగిస్తామని, ప్రభుత్వం ఇందులో ఎలాంటి జోక్యం చేసుకోదని ఆయన స్పష్టం చేశారు. "ఈ రంగంతో సంబంధం ఉన్నవారికే ఆ పనిలో పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. మా పని కేవలం మద్దతు ఇవ్వడమే. ప్రతి విషయంలో జోక్యం చేసుకోవడం సరికాదు" అని సీఎం అన్నారు. కోల్‌కతాలోని ప్రఖ్యాత నందన్ కల్చరల్ సెంటర్ మాదిరిగా ఈ కొత్త ఫిలిం సెంటర్‌ను నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులో మొత్తం మూడు విభాగాలు ఉంటాయి. మొదటి విభాగంలో 750 సీట్ల సామర్థ్యంతో రెండు సినిమా హాళ్లు, ఒక ప్రివ్యూ థియేటర్, ఫుడ్ కోర్ట్, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తారు. రెండో విభాగంలో 1,000 సీట్ల ఆడిటోరియం, సాంస్కృతిక కార్యక్రమాల కోసం ఓపెన్-ఎయిర్ థియేటర్ ఉంటాయి. మూడో విభాగంలో యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, పోస్ట్-ప్రొడక్షన్ కోసం అత్యాధునిక ల్యాబొరేటరీలు, స్టూడియోలు నిర్మిస్తారు. ఇప్పటికే సాయిల్ టెస్టింగ్, స్థల ఎంపిక పూర్తయ్యాయని, డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) ప్రక్రియ కొనసాగుతోందని సీఎం వివరించారు. వర్షాకాలం ముగిసిన వెంటనే పశ్చిమ బెంగాల్ హౌసింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు మొదలవుతాయని తెలిపారు. సెప్టెంబర్ 6 వరకు టాలీవుడ్ (బెంగాలీ చిత్ర పరిశ్రమ) కు చెందిన పలువురు ప్రముఖులను సన్మానించనున్నట్లు, ఈ సన్మాన గ్రహీతల ఎంపికలో కూడా ప్రభుత్వం జోక్యం చేసుకోదని, సినీ పరిశ్రమ కమిటీయే ఆ బాధ్యత తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.

## విజయనగరం జడ్పీ పీఠంపై

# వారసుల గురి

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధమవుతున్నారు. ఎవరా సీనియర్ నాయకులు, ఏమిటా.? కథ తెలియాలంటే చదివేయండి. విజయనగరం జిల్లాలో రాజకీయం ఎప్పుడూ హాట్‌గా ఉంటుంది. ఇక్కడి నాయకులు ఉత్తరాంధ్ర యాసతో కాస్త చేసే రాజకీయాలు రాష్ట్రంలోనే ప్రత్యేకతను కలిగి ఉంటాయి. అటువంటి ఇద్దరు కాకలు తీరిన నాయకులు బొత్స సత్యనారాయణ, కిమిడి కళా వెంకటరావు. ఈ ఇద్దరికి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. ఇద్దరూ అనేక పర్యాయాలు ఎమ్మెల్యేలు గెలవడంతోపాటు కొన్నేళ్లపాటు మంత్రులుగా చేశారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఈ ఇద్దరు నేతలు ఒకే సామాజిక వర్గమైన తూర్పుకాపులు కావడం గమనార్హం. గతంలో ఎన్నడూ లేని విధంగా గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ ఇద్దరు నేతలు చీపురుపల్లి నియోజకవర్గం నుంచి తొలిసారి పోటీ పడ్డారు. గతంలో మూడు పర్యాయాలు చీపురుపల్లి నుంచి గెలిచిన బొత్స తొలిసారి ఇక్కడకు గడిచిన ఎన్నికల్లో అడుగు పెట్టిన కిమిడి కళా వెంకటరావు చేతిలో ఓటమి పాలయ్యారు. ముఖాముఖీ పడిన తొలి ఎన్నికల్లోనే బొత్సకు షాక్ ఇచ్చిన కిమిడి కళా వెంకటరావు తనదైన శైలిలో ఇక్కడి స్థానిక రాజకీయాలను నెరిపేందుకు సిద్ధమవుతున్నారు.

**జెడ్పీ రేసులో వారసులు బరిలోకి**

బొత్సపై విజయం సాధించిన తరువాత మంత్రిగా అవకాశం దక్కుతుందని కళా వెంకటరావు భావించారు. అయితే, అధిష్టానం ఆయనకు అవకాశం ఇవ్వలేదు. అయినప్పటికీ ఆయన పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గానే పాల్గొంటుఅన్నరు. దీనికి బలమైన కారణం ఉందని చెబుతున్నారు. అదే తన రాజకీయ వారసుడు కిమిడి మల్లిక్ నాయుడికి గ్రౌండ్ సిద్ధం చేయడం. గత ఎన్నికల్లో వారసుడిని బరిలోకి దించాలని ఆయన తీవ్రంగా ప్రయత్నించారు. అంతకుముందు పలుమార్లు గెల్చిన ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి కుమారుడిని పోటీలోకి దింపేందుకు తీవ్రస్థాయిలో ప్రయత్నించారు. అయితే, అధిష్టానం సూచనలతో ఆయన వారుసుడిని పక్కన పెట్టి తానే చీపురుపల్లిలో పోటీ చేయాల్సి వచ్చింది. అప్పుడు అధిష్టానం మాటకు గౌరవించి చీపురుపల్లి వచ్చిన ఆయన తన కుమారుడి కోసం ఇప్పుడు తీవ్రస్థాయిలో లాబీయింగ్ చేస్తున్నట్టు చెబుతున్నారు. రానున్న స్థానికక సంస్థల ఎన్నికల్లో జిల్లా పరిషత్ చైర్మన్‌గా వారుసుడు మల్లిక్ నాయుడును బరిలోకి దించేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే పార్టీ అగ్రనాయకత్వం వద్దఈ మేరకు ప్రతిపాదన పెట్టినట్టు చెబుతున్నారు. అందులో భాగంగా మల్లిక్ నాయుడు కూడా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతున్నట్టు పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి.

**బొత్స వారసురాలిగా అనూష**

మాజీ మంత్రి, శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కూడా ఈ ఎన్నికల్లో వారసురాలిని బరిలో దించేందుకు సిద్ధమవుతున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తరువాత ఆయన కుమార్తె చీపురుపల్లితోపాటు అనేక నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలోని ఏదో ఒక మండలం నుంచి జెడ్పీటీసీగా బరిలోకి దిగి జిల్లా పరిషత్ చైర్మన్‌ను చేయాలని బొత్స ఆకాంక్షిస్తున్నట్టు చెబుతున్నారు. గడిచిన ఎన్నికల్లో ఓటమి సాధించిన చోటే తన కుమార్తెను బరిలోకి దించి తన సత్తాను, రాజకీయ వారసురాలి ఆగమనాన్ని ఘనంగా చాటేందుకు బొత్స సిద్ధమవుతున్నట్టు చెబుతున్నారు. ఈ మేరకు కొద్దిరోజులు కిందట ఆయన తన మనసులోని మాటను మీడియా ముఖంగా కూడా చెప్పకనే చెప్పారు. దీంతో ఇద్దరి సీనియర్ నాయకుల వారసుల రాజకీయ ఎంట్రీకి రంగం సిద్ధమైందన్న ప్రచారం జిల్లాలో జోరుగా సాగుతోంది. మరి ఈ ప్రచారం కార్యరూపం దాల్చి అగ్రనేతల వారసుల పోరు ఖాయమవుతుందా.? లేదా.? అన్నది చూడాల్సి ఉంది.

# క్రమశిక్షణ విషయంలో రాజీ లేదు

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించే నేతలపై చర్యలు తప్పవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. పార్టీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయాలు బాధ కలిగించినా.. సంస్థాగత క్రమశిక్షణను కాపాడటం అత్యంత ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించిన వ్యవహారంపై స్పందించారు.(పార్టీపై కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలను సురేఖ ఖండించకపోవడాన్ని ఏఐసీసీ తీవ్రంగా పరిగణించిందని మహేశ్ గౌడ్ తెలిపారు. ఈ వ్యవహారంపై క్రమశిక్షణ కమిటీ సమర్పించిన నివేదికను పరిశీలించిన అనంతరం అధిష్ఠానం నిర్ణయం తీసుకుందని వివరించారు. పార్టీలో నేతలకు తమ సమస్యలు, అభిప్రాయాలను వెల్లడించేందుకు పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్, ప్రధాన కార్యదర్శి వంటి అంతర్గత మార్గాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వాటిని వినియోగించకుండా బహిరంగంగా మీడియా ముందుకు వచ్చి పార్టీపై వ్యాఖ్యలు చేయడం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. నాయకులు మాట్లాడే సమయంలో హద్దులు దాటితే చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అయితే కొండా సురేఖ కాంగ్రెస్‌లోనే కొనసాగాలని తాను కోరుకుంటున్నట్లు మహేశ్ గౌడ్ వెల్లడించారు. ఆమె పార్టీతో కలిసి పనిచేస్తే రానున్న రోజుల్లో తగిన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎవరినైనా రాజకీయంగా బెదిరించాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులోనూ బీసీలకు సముచిత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా ఉన్న కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించిన పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు దారితీసిన నేపథ్యంలో మహేశ్ గౌడ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# ట్రంప్ దృష్టిలో అగ్రస్థానంలో మోదీ

## అమెరికా రాయబారి ఆసక్తికర వ్యాఖ్యలు!



న్యూఢిల్లీ: జీ20 సదస్సు కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా వెళ్లనున్న నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మోదీని కలవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతగానో కోరుకుంటున్నారని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. డిసెంబర్‌లో ఫ్లోరిడాలో జరిగే జీ20 సదస్సు కేవలం బహుపాక్షిక సమావేశాలకే పరిమితం కాకపోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ దృష్టిలో మోదీ స్నేహితుడని, 35 మంది నేతలు వస్తే ఎవరిని కలవాలనుకుంటారని అడిగితే.. మోదీ ఆయన జాబితాలో అగ్రస్థానంలో ఉంటారని గోర్ చెప్పారు. 2020లో భారత పర్యటనను ట్రంప్ ఇప్పటికీ ఎంతో ఇష్టంగా గుర్తుచేసుకుంటున్నారని, వచ్చే ఏడాది ఆయన భారత్‌కు వచ్చే అవకాశం కూడా ఉందని సంకేతాలు ఇచ్చారు. అమెరికా-భారత్ సంబంధాలు ఇతర దేశాలు అసూయపడే రీతిలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కూడా గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తర్వాత చర్చలను మళ్లీ కొనసాగిస్తున్నామని, ఒప్పందం "చాలా దగ్గర్లోనే ఉంది" అని తెలిపారు. రాబోయే కొన్ని నెలల్లో ఒప్పందం ఖరారవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 240 బిలియన్ డాలర్లు ఉండగా.. దీన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచాలని మోదీ, ట్రంప్ లక్ష్యంగా పెట్టుకున్నారు. భారత్ ఆర్థికంగా బలపడటం అమెరికాకు కూడా ప్రయోజనకరమని గోర్ అన్నారు. మోదీ దేశానికి స్థిరత్వాన్ని అందిస్తున్నారని ప్రశంసించారు. అమెరికా కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెంచుతున్నాయని, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి సంస్థలు డేటా సెంటర్లు, ఏఐ కేంద్రాలు, ఔషధ రంగాల్లో విస్తరిస్తున్నాయని చెప్పారు. అమెరికాలోకి కొత్తగా 24 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడంలోనూ రాయబార కార్యాలయం సహకరించిందన్నారు. భారత్ తమకు విశ్వసనీయమైన రక్షణ భాగస్వామి అని గోర్ పేర్కొన్నారు. రక్షణ సంబంధాలు కేవలం ఆయుధాల కొనుగోళ్లకే పరిమితం కావని, పరస్పర విశ్వాసం కూడా కీలకమని చెప్పారు. జావెలిన్ క్షిపణి ప్రాజెక్టు, అపాచీ హెలికాప్టర్ల సరఫరా, మరిన్ని రక్షణ పరికరాలపై చర్చలను ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. అమెరికాతో భారత్ ఇతర దేశాల కంటే ఎక్కువగా సైనిక విన్యాసాలు నిర్వహిస్తోందన్నారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అక్టోబర్‌లో మరోసారి భారత్‌కు రానున్నారు. తక్కువ వ్యవధిలో విదేశాంగ మంత్రి రెండుసార్లు భారత్‌కు రావడం అరుదని గోర్ అన్నారు. మరికొందరు అమెరికా కేబినెట్ మంత్రులు, మూడు రాష్ట్రాల గవర్నర్లు కూడా ఈ ఏడాది భారత్‌లో పర్యటించే అవకాశం ఉందన్నారు.

# కొండా సురేఖ తదుపరి అడుగు ఎటువైపు?

ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం 'ఎక్స్'లో ఈ మేరకు ఆమె వివరణ ఇచ్చారు. తనకు కనిపించిన కొన్ని పోస్టుల్లో త్వరలో కీలక ప్రకటన చేయబోతున్నట్లుగా, ఇప్పటివరకు సాగిన నిరీక్షణ ముగియబోతున్నట్లుగా పేర్కొన్నారని సురేఖ తెలిపారు. అయితే అవి తాను చేసినవి కాదని స్పష్టం చేశారు. నిజమైన సమాచారాన్ని తెలుసుకునేందుకు తన అధికారిక సామాజిక మాధ్యమ ఖాతాలను మాత్రమే అనుసరించాలని సూచించారు. ఇదిలా ఉండగా, మంత్రివర్గం నుంచి సురేఖను తప్పించిన వెంటనే ఈ ప్రచారం మొదలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. క్రమశిక్షణకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన సిఫార్సును అనుసరించి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గురువారం ఆమెను మంత్రివర్గం నుంచి తొలగిస్తూ ప్రకటన విడుదల చేశారు. దీనికి ముందు కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం నుంచి నిర్ణయానికి ఆమోదం లభించింది. ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ తదితరులతో జరిగిన చర్చల అనంతరం ఈ పరిణామం చోటుచేసుకుంది. కొంతకాలం క్రితం వరంగల్ జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో సురేఖ కుమార్తె సుస్మిత సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి కుటుంబంపై పలు ఆరోపణలు చేయడంతో పాటు పరకాల రాజకీయాలపైనా ఆమె తన అభిప్రాయాన్ని వెల్లడించారు. పరకాల సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి మద్దతుగా సీఎం చేసిన విజ్ఞప్తిపై అభ్యంతరం వ్యక్తం చేసిన సుస్మిత.. తాను కూడా అదే నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో నిలుస్తానని ప్రకటించారు. ఈ వ్యవహారం కాంగ్రెస్‌లో క్రమశిక్షణ అంశంగా మారడంతో పార్టీ కమిటీ సురేఖకు వివరణ కోరుతూ నోటీసు పంపింది. కుమార్తె వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయడం సాధ్యం కాదంటూ ఆమె సమాధానం ఇచ్చారు. అయితే ఆమె వివరణపై పార్టీ నాయకత్వం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. అనంతరం సురేఖపై చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణ కమిటీ సిఫార్సు చేసింది.మంత్రివర్గం నుంచి తనను తొలగించిన నిర్ణయాన్ని సురేఖ తీవ్రంగా తప్పుబట్టారు. రేవంత్‌రెడ్డి అధిష్ఠానంపై ఒత్తిడి తీసుకొచ్చి తనపై చర్యలు తీసుకునేలా చేశారని ఆమె ఆరోపించారు. ఈ వ్యవహారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి పాత్ర ఉందని విమర్శించారు. అయితే రాజకీయంగా తాను తీసుకోబోయే తదుపరి నిర్ణయంపై వస్తున్న ఊహాగానాలకు సురేఖ తెరదించారు.

# జీవనకాల గరిష్ఠానికి స్మాల్ క్యాప్స్

న్యూఢిల్లీ: అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపుపై ఆందోళనలు తగ్గడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిశాయి. అయితే కీలక స్థాయిల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం, మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు మార్కెట్ జోరును కొంత అడ్డుకున్నాయి. విస్తృత మార్కెట్‌లో కొనుగోళ్ల మద్దతుతో స్మాల్‌క్యాప్ సూచీలు కొత్త జీవనకాల గరిష్ఠాలను తాకాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 362.57 పాయింట్లు (0.48 శాతం) లాభపడి 76,515.43 వద్ద ముగిసింది. ఓ దశలో 730 పాయింట్ల వరకు ఎగబాకి 76,883.14ను తాకింది. నిఫ్టీ 24.25 పాయింట్లు (0.10 శాతం) పెరిగి 23,897.70 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 24,005.75 వరకు వెళ్లింది. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ మెటల్ సూచీ 1 శాతానికి పైగా పెరిగి అగ్రస్థానంలో నిలిచింది. బ్యాంకింగ్ మినహా ఆర్థిక సేవల షేర్లలోనూ కొనుగోళ్లు కనిపించాయి. మరోవైపు నిఫ్టీ ఐటీ 0.47 శాతం, ఫార్మా 0.68 శాతం, హెల్త్‌కేర్ 0.87 శాతం చొప్పున నష్టపోయాయి.




క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

ఎడిటోరియల్

4
శనివారం
5-9-2026

నేడు రాష్ట్ర రాజకీయాలు కొండా ఫ్యామిలీ చుట్టూ తిరుగుతున్నాయి. ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటారో.. అధిష్టానం ఎటువైపుగా అడుగులు వేస్తుందో అని ఉత్కంటగా ఎదురు చూస్తున్నారు. కానీ కొండా దంపతులు తమ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బీసీ వర్గాల్లోని బలం, ప్రజా మద్దతును ఉపయోగించి కూతురికి స్వతంత్ర రాజకీయ వేదికను సిద్ధం చేయాలని భావిస్తున్నట్టుగా కూడా చర్చ జరుగుతోంది. కొత్త వేదిక ద్వారా ఆమెకు అవకాశం కల్పించాలనే ఆలోచన ఉందని వారి సన్నిహితులు చెబుతున్నారు. బీసీల ఆత్మగౌరవం, ప్రాతినిధ్యం అజెండాగా కొత్త రాజకీయ శక్తిని నిర్మించే ప్రయత్నం కూడా ఈ కోణంలోనే చూడవచ్చు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొండా సురేఖ రాజీనామా వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది.

కొండా సురేఖ మంత్రి పదవికి రాజీనామా చెయ్యాలని, లేదంటే పార్టీ నుండి బర్తరఫ్ చేస్తామని పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేయటంతో కొండా కపుల్ రాజకీయ భవితవ్యం గందరగోళంలో పడింది. కూతురు చేసిన వ్యాఖ్యలు కొండా సురేఖ రాజకీయ జీవితాన్ని మార్చేస్తుంది అన్న చర్చ స్థానికంగా జోరుగా సాగుతోంది. చాలా కాలంగా కొండా కపుల్ తమ కుమార్తె పొలిటికల్ ఎంట్రీ కోసం ప్రయత్నం చేస్తున్నారు. గతంలోనూ బీఆర్ఎస్ లో ఉన్న సమయంలో కూడా కొండా సుస్మితకు టికెట్ కావాలని అధిష్టానం మీద ఒత్తిడి తెచ్చారు. కొండా సుస్మిత తన తల్లిదండ్రుల రాజకీయ వారసత్వాన్ని కొనసాగించాలనే ఆలోచనతో పరకాల నియోజకవర్గంపై గంపెడు ఆశలు పెట్టుకుంది. అయితే ఇటీవల సీఎం రేవంత్ పరకాలలో మళ్ళీ టికెట్ రేవూరి ప్రకాష్ రెడ్డికే అని ప్రకటన చేయటంతో సుస్మిత ఆశలమీద నీళ్ళు చల్లినట్టు అయ్యింది. దీంతో పొలిటికల్ ఫ్యూచర్ పైన ఆందోళనలో ఉన్న కొండా సుస్మిత సీఎం రేవంత్ రెడ్డిని తీవ్రస్థాయిలో టార్గెట్ చేశారు. సీఎంపై సుస్మిత చేసిన విమర్శలు పార్టీలో తీవ్ర అలజడి సృష్టించాయి. దీనితో కొండా సురేఖపై షోకాజ్ నోటీసు, పదవి నుంచి తొలగించాలనే డిమాండ్‌లు వచ్చాయి. అయితే కొండా దంపతులు తమ కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తాము బాధ్యులు కాదని, ఆమె స్వతంత్ర వ్యక్తి అని స్పష్టం చేశారు. వారు కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండించి ఉంటే పరిస్థితి మరోలా

## కూతురి రాజకీయ భవితవ్యం కోసమే!

ఉండేది. కానీ కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండించలేదు. ఒకవేళ అదే చేస్తే కూతురికి రాజకీయంగా అనవసరపు ఇబ్బంది వస్తుందని, కూతురి కోసం పోరాటమే చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు. కొండా దంపతులు తమ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బీసీ వర్గాల్లోని బలం, ప్రజా మద్దతును ఉపయోగించి కూతురికి స్వతంత్ర రాజకీయ వేదికను సిద్ధం చేయాలని భావిస్తున్నట్టుగా కూడా చర్చ జరుగుతోంది. కొత్త వేదిక ద్వారా ఆమెకు అవకాశం కల్పించాలనే ఆలోచన ఉందని వారి సన్నిహితులు చెబుతున్నారు. బీసీల ఆత్మగౌరవం, ప్రాతినిధ్యం అజెండాగా కొత్త రాజకీయ శక్తిని నిర్మించే ప్రయత్నం కూడా ఈ కోణంలోనే చూడవచ్చు. తల్లిదండ్రులు తమ బిడ్డ రాజకీయ భవిష్యత్తు కోసం తమ పదవి, పార్టీలోని స్థానం, దశాబ్దాలుగా నిర్మించుకున్న రాజకీయ జీవితాన్ని రిస్క్ చేయటం మామూలు విషయం కాదు. కానీ కొండా దంపతులు ఈ రిస్క్ చేశారు. ఏదేమైనా ఎదో ఒక రచ్చతో నిత్యం ప్రజల మధ్యన హాట్ టాపిక్ గా నిలుస్తూ కొత్త రకం ప్రచారానికి తెర తీస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ఊపందుకుంటున్నాయి. మంత్రివర్గం నుండి కొండా సురేఖకు ఉద్వాసన పలుకుతున్న క్రమంలో కొండా దంపతుల రాజకీయ భవిష్యత్తుపైన చర్చ జరుగుతోంది. మొదట నుండి వివాదాస్పదులే అయినప్పటికీ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బలమైన కేడర్, వరంగల్ లో బలమైన పట్టు, ఉన్న మంత్రి కొండా సురేఖ, కొండా మురళీ దంపతులు నూతన రాజకీయ శక్తిగా ఆవిర్భవించేందుకు సమాయత్తమవుతున్నారనే వార్తలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అవుతున్నాయి. బీసీ వర్గాల హక్కులు, ఆత్మగౌరవమే ప్రధాన అజెండాగా వారు ఈ నిర్ణయం తీసుకోబోతున్నారని వారి అనుచరులు, శ్రేయోభిలాషులు చెబుతున్నారు. రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీ సామాజిక వర్గాల ఆత్మగౌరవ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా వారు వ్యూహ రచన చేస్తున్నారని సమాచారం. 40 ఏళ్ల రాజకీయ అనుభవం, పుష్కలమైన ప్రజా మద్దతు, అంగబలం, ఆర్థిక బలం తమకు అనుకూలంగా ఉన్నాయని కొండా దంపతులు భావిస్తున్నారు. ప్రస్తుతం బీసీ మేధావులు, శ్రేయోభిలాషులు, మద్దతుదారులతో విస్తృత స్థాయిలో సమాలోచనలు కొనసాగుతున్నాయి. కొండా దంపతుల నిర్ణయం బీసీల ఏకీకరణకు ఇది మంచి అవకాశం అని వారి మద్దతుదారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో మెజారిటీ జనాభా ఉన్న బీసీ వర్గాలను ఒకే వేదికపైకి తెచ్చి, వారికి తగిన రాజకీయ ప్రాధాన్యం కల్పించేందుకు ఈ చర్య దోహదపడుతుందని అంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలలో టికెట్లు దక్కక నిరాశలో ఉన్న సమర్థులైన నాయకులకు అవకాశం కల్పించి, వారిని గెలిపించుకునే వ్యూహంతో ముందుకు వెళ్లాలని భావిస్తున్నట్లు సమాచారం. కోదండరామ్, కవిత, తీన్మార్ మల్లన్న వంటి నాయకులు స్వంత వేదికల ద్వారా గుర్తింపు పొందినట్లే, దశాబ్దాలుగా ప్రజాదరణ ఉన్న తాము కూడా స్వతంత్రంగా ముందుకు రావాలనే ఆలోచన కొండా దంపతుల్లో ఉందని వారి సన్నిహితులు చెబుతున్నారు. ప్రకటన అనంతరం నేరుగా ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్త పాదయాత్రకు కూడా ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరి కొండా దంపతులు కొత్త రాజకీయ పార్టీ పెడితే వారి వెంట నడిచేవారు ఎందరు? వారు ఈ ప్రయత్నంలో సక్సెస్ అవుతారా అన్న చర్చ కూడా సాగుతుంది. అయితే, దీనిపై కొండా కుటుంబం నుండి అధికారిక ప్రకటన ఇంకా రాలేదు.

# ఆర్టీఐ కి సమాధానం లేదు..!

## ఫస్ట్ అప్పీల్‌కూ స్పందన లేదు..!

**శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి అధికారుల మౌనం ఎందుకు..?**

**అధికారుల మౌనంతో RTI చట్టం కేవలం కాగితాలకే పరిమితం అవుతుందా..?**


**RTI దరఖాస్తుదారుడికి సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై లేదా?**

**సమాచార హక్కుకు విలువ లేకుండా చేస్తున్నారా..?**

**PIO నుంచి First Appeal వరకు.. అయినా స్పందించని GHMC అధికారులు**

**RTI చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులే దాని ఉద్దేశాన్ని నీరుగారుస్తున్నారా?**

**ప్రజల హక్కు పట్ల అధికారుల నిర్లక్ష్యమా?**




**క్రైమ్ మిర్రర్, తెలంగాణ స్టేట్ బ్యూరో:** ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టం (RTI Act) కు కొందరు అధికారులు విలువ లేకుండా చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలు ప్రభుత్వ శాఖల నుంచి సమాచారం పొందేందుకు RTI చట్టాన్ని ఆశ్రయిస్తుంటే.. దరఖాస్తులకు సమాధానాలు ఇవ్వకపోవడం, అప్పీళ్ల తర్వాత కూడా స్పందించకపోవడం వంటి పరిణామాలు ఆ చట్టం ఉద్దేశాన్నే ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. GHMC Serilingampally పరిధిలోని ఖాజాగూడ లోని సర్వే నెంబర్ 27/1 ప్రభుత్వ భూమికి ఓ కీలక వ్యవహారానికి సంబంధించిన సమాచారాన్ని కోరుతూ ~x దరఖాస్తు చేసినప్పటికీ.. ~x స్థాయిలో ఆశించిన స్పందన లేకపోవడంతో ఖీఱఽ ~ాఖాజూమూశ్రీ వరకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు సమాచారం. అయినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో చివరకు ~ావఽశీఱఅ ~ాఖాజూమూశ్రీ దాఖలు చేయాల్సి వచ్చింది. ఒక సాధారణ పౌరుడు ప్రభుత్వ కార్యాలయం నుంచి సమాచారం పొందేందుకు RTI దరఖాస్తు ? First Appeal ? Second Appeal వరకు వెళ్లాల్సి వస్తే.. అసలు RTI చట్టం ఉద్దేశం ఏమిటన్న ప్రశ్న తలెత్తుతోంది.

**సమాచారం కోసం ఇన్ని మెట్లు ఎందుకు?**

ప్రజలు ప్రభుత్వ రికార్డుల్లోని సమాచారాన్ని తెలుసుకునే హక్కు కలిగి ఉన్నప్పుడు, ప్రతి దశలోనూ అధికారుల స్పందన కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఎందుకు వస్తోంది? ~x స్పందించకపోతే ఖీఱఽ ~ాఖాజూమూశ్రీ.. అక్కడా పరిష్కారం లేకపోతే ~ావఽశీఱఅ ~ాఖాజూమూశ్రీ.. ఇలా ఒక సమాచారాన్ని పొందడానికి పౌరుడు వరుసగా అప్పీళ్లను ఆశ్రయించాల్సి రావడం అధికార యంత్రాంగం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

**RTI చట్టం ఉంది.. కానీ అమలు ఎక్కడ?**

RTI చట్టం ద్వారా ప్రభుత్వ వ్యవహారాల్లో పారదర్శకత తీసుకురావాలనే లక్ష్యం ఉన్నప్పటికీ, దరఖాస్తుదారుడికి సమయానుకూలంగా సమాచారం అందకపోతే ఆ చట్టం ద్వారా కల్పించిన హక్కు ఆచరణలో ఎంతవరకు ఉపయోగపడుతుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**RTI దరఖాస్తుదారుడికి సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై లేదా?**

**First Appeal చేసిన తర్వాత కూడా స్పందన లేకపోతే బాధ్యత ఎవరిది?**

ప్రజలు సమాచారం కోసం వరుస అప్పీళ్ల చుట్టూ తిరగాల్సిందేనా?

RTI చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులే దాని ఉద్దేశాన్ని నీరుగారుస్తున్నారా?

**అధికారుల మౌనంపై సమాధానం ఎవరు చెబుతారు?**

ఇది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన సమస్యగా చూడాల్సిన విషయం కాదని, ప్రజలకు చట్టం ద్వారా లభించిన సమాచార హక్కు అమలుకు సంబంధించిన అంశంగా చూడాల్సిన అవసరం ఉందని ప్రజాస్వామ్యవాదులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలు అడిగిన సమాచారానికి అధికారులు స్పందించకపోతే.. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత ఎలా సాధ్యమవుతుంది? RTI చట్టం ఉన్నా, దాని కింద సమాచారం పొందేందుకు పౌరుడు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తే.. చట్టం ఉన్నట్టా? లేనట్టా? అన్న ప్రశ్నలు సహజంగానే ఉత్పన్నమవుతున్నాయి. GHMC ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించి.. RTI దరఖాస్తు, First Appeal, Second Appealపై ఇప్పటివరకు ఎందుకు స్పందన లేకపోయిందో స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. ప్రజల సమాచార హక్కును విలువ ఉంటుందా..? లేక అధికారుల మౌనంతో RTI చట్టం కేవలం కాగితాలకే పరిమితం అవుతుందా..? ఈ వ్యవహారంపై అధికారుల స్పందన కోసం ఎదురుచూస్తున్నాం. వారి వివరణ అందిన వెంటనే ప్రచురిస్తాం.

# ఎంత సంపాదించినా..
# ఈ లక్షణాలు ఉంటే మీరు ఆర్థికంగా పేదవాళ్లే!


**ఎంత సంపాదించినా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని చెప్పే 10 సంకేతాలు**

**జీతం మొత్తం నెల తిరిగేలోపే ఖర్చులు, ఈఎంఐలకే సరిపోవడం**

**అత్యవసర నిధి, సరైన బీమా కవరేజ్ లేకపోవడం**

**సాధారణ అవసరాలకు కూడా అప్పులు చేయాల్సి రావడం**

**ఈ లక్షణాలు ఆర్థిక ఒత్తిడికి సూచనలని నిపుణుల విశ్లేషణ**



చూడటానికి మంచి ఉద్యోగం, నెలనెలా చేతికి వచ్చే అధిక జీతం, సౌకర్యవంతమైన జీవితం... ఇవన్నీ ఉన్నప్పటికీ మీరు ఆర్థికంగా తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నారేమో తెలుసా? బయటకు కనిపించే హోదాకు, వాస్తవ ఆర్థిక స్థితికి మధ్య చాలా తేడా ఉండవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సంపాదన ఎంత అన్నదానితో సంబంధం లేకుండా, కొందరు నిరంతరం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటారు. ప్రముఖ ఆంగ్ల పత్రిక 'మింట్' ప్రచురించిన ఒక కథనం ప్రకారం, ఒక వ్యక్తి ఆర్థికంగా ఎంత ఒత్తిడిలో ఉన్నాడో చెప్పేందుకు పది కీలక సంకేతాలు ఉన్నాయి. ఈ లక్షణాలు ఎవరిలో ఉన్నా, వారి జీవనశైలి ఎంత సౌకర్యవంతంగా కనిపించినా, వారు ఆర్థికంగా ప్రమాదపు అంచున ఉన్నట్లేనని ఆ కథనం విశ్లేషించింది.

**ఆర్థిక ఒత్తిడికి సంకేతాలు ఇవే:**

వచ్చే జీతం నెల తిరిగేలోపే ఇంటి అద్దె, నిత్యావసరాలు, ప్రయాణ ఖర్చులకే పూర్తిగా సరిపోవడం మొదటి సంకేతం. జీతం రావడంలో కొద్దిగా ఆలస్యమైనా రోజువారీ జీవితం గడవటం కష్టంగా మారుతుంది. దీనికి తోడు, కరెంట్ బిల్లులు, నెలవారీ ఈఎంఐలు సకాలంలో చెల్లించలేకపోవడం కూడా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందికి సూచిక. సంపాదనలో అధిక భాగం వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డు బిల్లుల వడ్డీలకే పోతుండటం మరో ముఖ్యమైన లక్షణం. అసలు తగ్గకుండా వడ్డీలే చెల్లిస్తూ పోవడం ఒక విష వలయంలా మారుతుంది. క్రెడిట్ కార్డులు ఎప్పుడూ గరిష్ఠ పరిమితికి చేరుకోవడం, నిత్యావసర వస్తువులు కొనడానికి కూడా స్నేహితులు లేదా బంధువుల వద్ద అప్పు చేయాల్సి రావడం ప్రమాద ఘంటికలే. అనారోగ్యం, వాహనాల మరమ్మతులు వంటి అత్యవసర పరిస్థితుల కోసం ప్రత్యేకంగా పొదుపు (ఎమర్జెన్సీ ఫండ్) లేకపోవడం, సరైన ఆరోగ్య బీమా కూడా లేకపోవడం మిమ్మల్ని మరింత ప్రమాదంలోకి నెడుతుంది. ఆఫర్లు, డిస్కౌంట్లు చూసి సంపాదనకు మించి ఖర్చు చేయడం, అనవసర వస్తువులు కొనడం వల్ల కూడా ఆర్థిక ప్రణాళిక దెబ్బతింటుంది. ఇక చివరి దశలో, సాధారణ ఖర్చుల కోసం బంగారు ఆభరణాలు, ఇతర ఆస్తులను అమ్ముకోవాల్సి రావడం తీవ్రమైన ఆర్థిక సంక్షోభానికి నిదర్శనం. ఈ లక్షణాలు ఉంటే వారి ఆర్థిక పరిస్థితి సురక్షితంగా లేదని అర్థం చేసుకోవాలని ఆ కథనం స్పష్టం చేసింది. బయటకు కనిపించే జీవనశైలితో సంబంధం లేకుండా, ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు ఎంత ముఖ్యమో ఈ సంకేతాలు తెలియజేస్తున్నాయి.

# హామీల అమలులో రేవంత్ రెడ్డి సర్కార్ ఘోర విఫలం చెందింది

### చండూర్ లో ధ్వజమెత్తిన బిఆర్ఎస్ నాయకులు

### ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా? పోలీసుల తీరుపై మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం

**చండూరు, క్రైమ్ మిర్రర్:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను దగా చేసిందని నిరసిస్తూ.. నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు వంటా వార్పు మరియు 'సమరభేరి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సభలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేశ్ రెడ్డి, నాయకురాలు పాల్వాయి స్రవంతి తదితరులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.సభలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రసంగిస్తూ.. రైతులకు యూరియా సకాలంలో అందక, వర్షాలు లేక పత్తి చేలు ఎండిపోతుంటే అన్నదాతల కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ హయాంలో పోరాడి ప్రాజెక్టుల ద్వారా నీటిని తీసుకొచ్చి చెరువులు నింపేలా కృషి చేశామన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రాజెక్టులకు నీళ్లు తీసుకురావాలనే చిత్తశుద్ధి ఏమాత్రం లేదని మండిపడ్డారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా, స్థానిక ఎమ్మెల్యే కేవలం మంత్రి పదవి కోసం ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలేవీ నేటికీ అమలుకు నోచుకోలేదని నాయకులు విమర్శించారు. మహిళలకు నెలకు రూ. 2,500, రైతు కూలీలకు సాయం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, వృద్ధులకు రూ. 4,000 పింఛన్ ఇస్తామని చెప్పి మాట తప్పారని దుయ్యబట్టారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిరంతర విద్యుత్, తాగునీరు, కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, న్యూట్రిషన్ కిట్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అందేవని, కాంగ్రెస్ వచ్చాక మళ్లీ కరెంట్ కోతలు, తాగునీటి ఎద్దడి మొదలయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మున్సిపాలిటీకి రూ. 40 కోట్లు, 100 పడకల ఆసుపత్రి, మార్కెట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తే..



ఇప్పటివరకు వాటిని పూర్తి చేయించడంలో ప్రస్తుత ఎమ్మెల్యే విఫలమయ్యారని ఎద్దేవా చేశారు.హామీల అమలుపై ప్రశ్నించిన కాంగ్రెస్ కార్యకర్త శివను అక్రమంగా పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడాన్ని కూసుకుంట్ల తీవ్రంగా ఖండించారు. ప్రజల తరఫున నిలదీసే గొంతులను నొక్కేయాలని చూడటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టని, వెంటనే శివను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు అధికార పార్టీ కార్యకర్తల్లా వ్యవహరించడం మానుకోవాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని హితవు పలికారు. రాజకీయం చేయాలనుకుంటే ఖాకీ చొక్కాలు తీసేసి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకోవాలని హెచ్చరించారు.రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడే ప్రజా సమస్యలకు పూర్తి పరిష్కారం లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి అరుణ, మాజీ మున్సిపల్ చైర్మెన్ తోకల చంద్రకళ, మాజీ జడ్పీటీసీలు కర్నాటి వెంకటేశం,అన్నెపర్తి సంతోష,మాజీ ఎంపీపీ పల్లె కళ్యాణి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్,మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న,మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోని వెంకన్న గౌడ్, బిఆర్ఎస్ నాయకులు తేలు కుంట్ల చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ అన్నె పర్తి శేఖర్, కౌన్సిలర్ మధు, ఉజ్జిని అనిల్ రావు, సామ యాది రెడ్డి,గుర్రం వెంకట్ రెడ్డి,పాల్వాయి శ్రావణ్, గండూరి జనార్దన్, రావిరాల నగేష్,బొమ్మరబోయిన రాజు,పెండ్యాల గీత, సంగెపు సువర్ణ, కాశమల్ల అనిల్, సంతోష్, బోడ శ్రీకాంత్, మహమ్మద్ గౌస్, ఇడికూడ నాగరాజు, సంగెపు సువర్ణ, నందికొండ నరసింహారెడ్డి, చొప్పరి దశరథ,ఇరిగి రామన్న, నారపాక శంకర్,అన్నెపాక ధనయ్య,స్థానిక బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ నాయకులు, మహిళా విభాగం నేతలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి..

**కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసింది..**

**మహిళ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి నశించాలి**

**భద్రాచలంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నిరసన.**


**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 4 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలు అనేక హామీలు ఇచ్చి విస్మరించిందని మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 1000 రోజుల కాంగ్రెస్ దాగా పాలన పై ఈరోజు మహిళా సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మాట తప్పిందని అన్నారు, కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని చెప్పి మొత్తానికి పథకాన్ని రద్దు చేసే కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో ప్రతి ఆడబిడ్డకు నెలకి 2500 అకౌంట్ లో జమ చేస్తామని చదువుకున్న ప్రతి విద్యార్థినికి స్కూటీ ఇస్తామని చెప్పి అనేక మాయమాటలు చెప్పి



మహిళలను మోసం చేసి కాంగ్రెస్ అధికారం చేపట్టిందని ఆరోపించారు.. తక్షణమే మహిళా లోకానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోధ్ కుమార్, కొల్లం జయ ప్రేమ్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు,వార్డు మెంబర్ కావూరు గోపి, మన్మధ, ప్రసాద్, సాయిబాబా అయినాల రామకృష్ణ, గోసుల శ్రీనివాస్, రవి, మండల మహిళా నాయకురాలు ఎండి ముంతాజ్, తెల్లం కామేశ్వరి, కనితి రాధా, మీడియం నాగమణి, ఏలూరి ప్రియాంక, ఏనిక శిరీష, మదారి, రహిమాన్, ఖాదర్ బి, బోడామణి, సుశీలమ్మ, సలోమి, తదితర మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


## క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను

**సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం**



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి. ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

**9393929595**


# కాంగ్రెస్ నేతల నిరసన...సినీ ఫక్కీలో పోలీసుల చేసింగ్

**బాలానగర్, సెప్టెంబర్ 04 (క్రైమ్ మిర్రర్) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ డివిజన్ కు వస్తున్నాడని తెలుసుకున్న బాలానగర్ కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో అడ్డుకునే ప్రయత్నం చేశారు. కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శివ కుమార్ గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్ తదితరులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలను బాలానగర్ పోలీసులు తీవ్రంగా అడ్డుకున్నారు. బీబీఆర్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రాఘవేంద్ర టిఫిన్ సెంటర్ లో కాంగ్రెస్ నేతలు పెద్దమొత్తంలో గుమిగూడారని విషయం తెలుసుకున్న బాలానగర్ సీఐ ప్రశాంత్ సిబ్బందితో కలిసి టిఫిన్ సెంటర్ కు చేరుకుని కాంగ్రెస్ నేతలపై నిఘా పెట్టారు. రాజుకాలనీలోని పీజేఆర్ విగ్రహం వద్దకు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వస్తున్నడని సమాచారం అందడంతో కాంగ్రెస్ పార్టీ నేతలు ఒక్కసారిగా



బయటకు వచ్చారు. అడ్డుకోబోయిన సిఐ ప్రశాంత్ ను నుక్కుంటూ వెళ్ళిపోయారు. పులి శివ కుమార్ గౌడ్, యుగంధర్ రెడ్డి, పులి శ్రీకాంత్ పటేల్ తదితర కాంగ్రెస్ నేతలు రోడ్డు మీదకు పరిగెత్తారు. వీళ్లను చూసి సిఐ ప్రశాంత్ సైతం రోడ్డు మీద పరిగెత్తుకుంటూ కాంగ్రెస్ నేతలను చెస్ చేశాడు. పరుగో పరుగో అంటూ నేతల వెనుక పోలీసులు పరుగెత్తారు. చివరకు కాంగ్రెస్ నేతలను పీజేఆర్ విగ్రహం వద్ద పట్టుకున్నారు. నేతలు ఎంతకు ససేమిరా అంటూ భీష్మించుకుని మళ్ళీ పరుగెత్తె ప్రయత్నం చేశారు. సుమారు పదిహేను నిమిషాల పాటు వాగ్వాదం జరిగింది. చివరకు కాంగ్రెస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని బాలానగర్ పోలీసు స్టేషన్ కు తరలించారు.


క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

శనివారం 5-9-2026






# ఎలా ఉన్నావమ్మా... అక్షిత

### తల్లంపాడులో చిన్నారిని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తల్లంపాడు గ్రామానికి చెందిన మూడో తరగతి విద్యార్థిని రెంటాల అక్షిత గతంలో తన అమ్మమ్మతో కలిసి బస్సులో ప్రయాణిస్తుండగా.. కిటికీ వద్ద కూర్చున్న చిన్నారి చేతికి మరో బస్సు ప్రమాదవశాత్తు తగలడంతో కుడి చేతికి తీవ్ర గాయమైంది. గ్రామ సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్ ద్వారా విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు.. గతంలో కిమ్స్ ఆస్పత్రిలో తన తరఫున చిన్నారికి చికిత్స చేయించారు. దీంతో అక్షిత పూర్తిగా కోలుకుంది. తాజాగా శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆ చిన్నారి ఇంటికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు. బాగా చదువుకోవాలని, తన ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని అక్షితకు భరోసా ఇచ్చారు. అలాగే బాలిక కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్, కస్నా తండా సర్పంచ్ పాపా నాయక్, ఏఎంసీ డైరెక్టర్లు కృష్ణ, పంతులు నాయక్, గ్రామ పెద్ద ఎన్.వీ., ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి మండలంలోని 13వ వార్డులో కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధా వేషధారణలో అలరించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీకృష్ణుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. ఈ సందర్భంగా నాయకులు రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడి బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. ధర్మం, న్యాయం,



సత్యం కోసం శ్రీకృష్ణుడు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. కృష్ణాష్టమి వేడుకలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, యువత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకరూప దుస్తులు ధరించి డీజేఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**డీజేఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ పిలుపు**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 04:** దళిత జర్నలిస్ట్ ఫోరం (డీజేఎఫ్) ఆధ్వర్యంలో అక్టోబర్ 7, 2026న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 11వ రాష్ట్ర మహాసభలకు జర్నలిస్టులందరూ ఏకరూప దుస్తులు (తెల్లటి షర్ట్) ధరించి తరలివచ్చి విజయవంతం చేయాలని డీజేఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక




అధ్యక్షుడు కాశపోగు జాన్ పిలుపునిచ్చారు. ?ఈ సందర్భంగా జాన్ మాట్లాడుతూ.. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎల్లప్పుడూ సూటు, బూటు ధరించి హుందాగా ఉండేవారని గుర్తుచేశారు. ఆ మహనీయుని ఆదర్శంగా తీసుకుంటూ, అందరికీ అందుబాటులో ఉండే తెల్లటి షర్టును ఏకరూప దుస్తులుగా ధరించి మహాసభలకు హాజరుకావాలని జర్నలిస్టులకు సూచించారు. సమాజ మార్పు, వాస్తవాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా డీజేఎఫ్ పనిచేస్తోందన్నారు. 'కలం మా ఆయుధం.. నిజం మా లక్ష్యం.. సమాజ మార్పు మా ధ్యేయం' అనే నినాదంతో సాగుతున్న ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత జర్నలిస్టులు, మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. జర్నలిస్టుల ఐక్యతను, క్రమశిక్షణను చాటేలా ప్రతి ఒక్కరూ తెల్లటి షర్టులతో సభకు హాజరై మహాసభలను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఓటేసేదాకా ఓడ మల్లమ్మ...
# ఓటేసినాక బోడ మల్లమ్మ'!

- కాంగ్రెస్ తీరుపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శలు
- 1000 రోజుల పాలనంతా మోసాలు, దగాలే
- మహాలక్ష్మి బాకీలు, పింఛన్ బకాయిలు తక్షణమే చెల్లించాలి
- అక్రమ కేసులు, జైలు శిక్షలకు భయపడేది లేదు
- బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే రూ.500 కోట్లతో క్యాతనపల్లి అభివృద్ధి



**రామకృష్ణాపూర్ ఆగస్టు 4 ( క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా మోసం చేస్తోందని, ఓట్లు వేయించుకునే వరకే ప్రజలు గుర్తుకువచ్చారని బిఆర్ఎస్ నేత, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలి "ఓటేసేదాకా ఓడ మల్లమ్మ... ఓటేసినాక బోడ మల్లమ్మ" అన్న చందంగా తయారైందని విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక సింగరేణి ఆర్కే సీఓఏ క్లబ్‌లో కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై ఏర్పాటు చేసిన నిరసన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ ఎన్నికల వేళ అరచేతిలో వైకుంఠం చూపించి, అధికారంలోకి వచ్చాక ప్రజలకు నరకం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు.

హామీల బాకీలు వెంటనే చెల్లించాలి

అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే గ్యారంటీలు నెరవేరుస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు, 1000 రోజులు గడిచినా ఒక్క హామీనీ సక్రమంగా అమలు చేయలేదని బాల్క సుమన్ ఆరోపించారు.

**మహాలక్ష్మి పథకం:** ప్రతి మహిళకు నెలకు ?2,500 చొప్పున గత 33 నెలలకు గాను ?82,500 బాకీ పడ్డారని, ఆ మొత్తాన్ని వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక మంత్రి వివేక్ వెంకటస్వామి చెల్లించాలని డిమాండ్ చేశారు.

**పింఛన్లు:** కేసీఆర్ 2,000 ఇస్తే, తాము 4,000 ఇస్తామని చెప్పి మోసం చేశారని, వృద్ధులకు 33 నెలలకు గాను 66,000ల బకాయిలను చెల్లించి, పెంచిన పింఛన్‌ను వెంటనే ఇవ్వాలన్నారు. దివ్యాంగులకు నెలకు 6,000 చొప్పున 66,000ల బకాయిలు చెల్లించాలని కోరారు.

**యువత, విద్యార్థులు:** ఈ 1000 రోజుల్లో పెళ్లిళ్లు చేసుకున్న ప్రతి ఆడబిడ్డకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందజేయాలని, 18 ఏళ్లు నిండిన యువతులకు ఉచిత స్కూటీలు ఇవ్వాలని, నిలిచిపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**ఉచిత బస్సుతోనూ దగా**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతోనూ కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని సుమన్ విమర్శించారు. ఒకవైపు బస్సు సర్వీసులను కుదించి, మరోవైపు పురుషుల టికెట్ ధరలను రెట్టింపు చేసి జేబులు గుంజుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం



రేవంత్ రెడ్డి-స్కీమ్ (దోచుకో-దాచుకో) నడుస్తోందని ఆరోపించారు. 2 లక్షల ఉద్యోగాలు, ?4,000 నిరుద్యోగ భృతి, రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత కరెంట్ వంటి హామీలన్నీ నీరుగారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి వివేక్ జర్మనీ, జపాన్ పేర్లు చెబుతూ నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారే తప్ప చెన్నూర్ నియోజకవర్గంలో ఇచ్చిన మాట ప్రకారం ఆసుపత్రి గానీ, పరిశ్రమలు గానీ నిర్మించలేదని విమర్శించారు. సింగరేణిలో దోపిడీ.. భూములు '22 ఏ' పరిధిలోకి గతంలో కేసీఆర్ హయాంలో సింగరేణి కార్మికులకు మెడికల్ బోర్డు ద్వారా డిపెండెంట్ ఉద్యోగాలు ఇప్పించామని, జీవో 76 కింద 3,946 కుటుంబాలకు ఇండ్ల పట్టాలు ఇచ్చామని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ పాలనలో సింగరేణిని దోచుకునేందుకు దొంగల ముఠా తయారైందని, మెడికల్ బోర్డును బంద్ చేశారని మండిపడ్డారు. గర్భిణీలకు ఇచ్చే కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లను సైతం ఈ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. హైదరాబాద్‌లో 'హైడ్రా' పేరుతో, ఇక్కడ '22 ఏ నిషేధిత భూముల' పేరుతో మంచిర్యాల జిల్లాలోని భూములను నిషేధిత జాబితాలో పెట్టి ప్రజల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు.

**కేసులకు, జైలు శిక్షలకు భయపడేది లేదు**

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ నాయకులపై, సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ వేధిస్తున్నారని బాల్క సుమన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల కోసం పోరాడితే తనను 27 రోజులు చంచల్‌గూడ జైలులో, క్యాతనపల్లి ఎన్నికల సమయంలో 15 రోజులు నాంపల్లి జైలులో పెట్టారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో 80 సార్లు జైలుకు వెళ్లిన తనకు ఇటువంటి అక్రమ కేసుల భయం లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ప్రతిపక్ష నేతల రక్తం పోసి పంటలు పండిస్తామని అనడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు.

**రూ.500 కోట్లతో క్యాతనపల్లి అభివృద్ధి**

ప్రజల మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి హామీ అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటాన్ని కొనసాగిస్తుందని బాల్క సుమన్ పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రాగానే రూ.500 కోట్ల నిధులతో క్యాతనపల్లి ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ తుల ఉమా, రాష్ట్ర నాయకురాలు పద్మ, జిల్లా నాయకురాలు అత్తి సరోజ, మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ సంధ్యారాణి, బీఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షుడు కంబగోని సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు, పెద్ద ఎత్తున మహిళలు, వృద్ధులు పాల్గొన్నారు



## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** మల్కాజిగిరి లోని అష్టభుజా దేవి ఆలయం వద్ద యశోదా బాలగోకులం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెల రోజులుగా ప్రతిరోజు నిర్వహించే శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఈరోజు తో ముగియడంతో కృష్ణుడి వేషంలో పిల్లలు పెద్దలు స్థానికులు అందరూ పాల్గొన్నారు. యశోద బాలగోకులం ఆధ్వర్యంలో అష్టభుజాదేవి గుడి నుండి శ్రీకృష్ణుడి విగ్రహంతో ఊరేగింపుగా బయలుదేరి విష్ణుపురి మీదగా ఆనంద్ బాగ్ నుండి కానిస్టేబుజా దేవి గుడి వరకు ఊరేగింపు ఘనంగా సాగింది. శ్రీకృష్ణుడు రాధా వేషాలలో పిల్లలు అందరిని అలరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ శ్రవణ్ విచ్చేశారు , కార్యక్రమంలో యశోద బాలగోకులం సభ్యులు విపిన్, దీపా వాసుదేవన్ , బాబు , కన్నన్ , దాసన్ , ఉమేష్ , రవి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

### ఉత్సాహంగా ఉట్టి కొట్టే పోటీలు

### చిన్నారులకు బహుమతుల ప్రదానం



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 4 (క్రైమ్ మిర్రర్) :** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం, గీతా మందిర్, పాత పోలీస్‌స్టేషన్ ప్రాంతంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద ఉట్టి కొట్టే కార్యక్రమాలు చేపట్టారు. కృష్ణుడు, గోపికల వేషధారణల్లో వచ్చిన చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉట్టి కొట్టే పోటీల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. క్యాతనపల్లి గ్రామపంచాయతీ తొలి ఏకగ్రీవ సర్పంచ్'బద్రి వెంకటయ్య పటేల్' జ్ఞాపకార్థం ఆయన మనుమడు, "క్రైమ్ మిర్రర్"బద్రి సంతోష్ కుమార్ పటేల్ ఆధ్వర్యంలో ఉట్టి పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విజేతలుగా నిలిచిన రాచర్ల రామ్‌చరణ్, సట్ల అభిజ్ఞయ్‌లకు బహుమతులు అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న చిన్నారులందరికీ పెన్నుల ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు, స్థానికులు పాల్గొన్నారు.

## వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలలో భక్తి గీతాలేనే ప్రసారం చేయాలి....

### గణపయ్య నిమజ్జనం ఊరేగింపు కార్యక్రమంలో డీజే లను నిషేధించాలి...

### పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు పురోహితులు





**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 04 :** సనాతన హిందూ ధర్మాన్ని అనుసరిస్తూ హిందువులు సాంప్రాయబద్ధంగా అత్యంత వైభవంగా జరుపుకునే తొలి పండుగ వినాయక చవితి. హిందువుల ఆరాధ్య దైవం ధనిక,పేద కులాలకు అతీతంగా అన్ని వర్గాల వాళ్లు ఎంతో భక్తితో పట్టణాలు,గ్రామాలు,పల్లెలు,వీధి వీధు లలో నవరాత్రులు (తొమ్మిది) రాత్రులు,ఏకదశ రాత్రులు (పదకొండు)రోజులపాటు జరుపుకునే వినాయక చవితి సంబరాలలో నిత్యం మైకులలో సినిమా పాటలకు,వికృతమైన పాటలకు తావివ్వ కుండా ఉత్సవాలు ముగి సేంత వరకు నిత్యం భక్తి గీతాలానే ఆలపించి (వాడాలి) హిందూ తత్వాన్ని, భక్తిని తెలియజేయాలని పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు పురోహితులు అన్నా రు.గణేష్ నవరాత్రి మండపా లలో నిత్యం మైకులలో ఉత్సవాలు ముగిసేంతవరకు నిత్యం పూజ కార్యక్రమాలు ముగిసిన తదుపరి మైకు, సౌండ్ బాక్స్ ల ద్వారా భక్తి గీతాలు,ప్రవచనాలు, పురాణాలు భక్తులకు వినసొంపుగా ఉండే విధంగా సౌండ్ తక్కువతో వినిపించాలని,గణేష్ నిమజ్జనం ఊరేగింపు కార్యక్రమంలో సౌండ్ సిస్టం (డీజేల ను) నిషేధించి ప్రజలలో భక్తిని పెంపొందించే విధంగా భజనలు,కోలాటాలు నృత్యాలతో ఊరేగింపు కార్యక్ర మాలు జరిపి రాబోయే తరాలకు మంచి సందేశాలను అందించే విధంగా అధికారులు చూడాలని కోరు తున్నారు.

## మైనర్ బాలిక పై అత్యాచారం నిందితుల అరెస్ట్

- డయల్ 112కు స్థానికుల సమాచారం
- లింగంపల్లి నుంచి ఇస్నాపూర్‌కు తీసుకెళ్లి అఘాయిత్యం
- కేకలు వేయడంతో వెలుగులోకి..
- గతంలోనూ చందానగర్ పీఎస్‌లో కేసు
- తుక్కుగూడ హోమ్ నుంచి వచ్చిన కొద్ది రోజులకే దారుణం
- పోలీసుల అదుపులో నిందితులు



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 04: మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఘటనలో నిందితులను రామచంద్రాపురం పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం... ?గురువారం 03 వ తేదీన అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 01:50 గంటల సమయంలో, ఇద్దరు వ్యక్తులు ఓ బాలికతో కలిసి మోటార్‌సైకిల్‌పై అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు స్థానికులు డయల్ 112 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే నైట్ డ్యూటీలో ఉన్న ఎస్.ఐ. ప్రియదర్శిని ఘటనా స్థలానికి చేరుకుని బాలికను విచారించారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం... లింగంపల్లి వద్ద రాజు అనే ఆటో డ్రైవర్ ఆమెను తన ఆటోలో ఎక్కించుకుని ఇస్నాపూర్‌కు తీసుకెళ్లాడు. అక్కడ తన స్నేహితుడైన బలరామ్ గదిలో ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం అక్కడికి వచ్చిన బలరామ్ కూడా ఆమెపై లైంగిక దాడి చేశాడు. ఆ తర్వాత రాజుకు చెందిన మరో ఇద్దరు స్నేహితులు ఆమెను బైక్‌పై ఎక్కించుకుని చందానగర్‌లోని ఆమె ఇంటికి తీసుకువస్తుండగా, భయపడిన బాలిక మార్గమధ్యంలో కేకలు వేసింది. ఇది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ?బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. గతంలో కూడా బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా చందానగర్ పోలీస్ స్టేషన్‌లో అత్యాచారం కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. గత ఏడాది కాలంగా తుక్కుగూడలోని ప్రజ్వల హోమ్‌లో ఆశ్రయం పొందిన బాధితురాలు, ఆగస్టు 26న తిరిగి ఇంటికి వచ్చినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ కేసుపై ఆర్.సి.పురం పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## ధర్మ పరిరక్షణకు ప్రతీక శ్రీకృష్ణుడు: నీలం మధు

### పండుగలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి

### శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ నీలం మధు

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 4: ధర్మ పరిరక్షణకు, సత్యానికి ప్రతీక శ్రీకృష్ణ పరమాత్ముడని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీతో పాటు పటాన్‌చెరు పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకుడు దేవరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో ఆలయ ప్రాంగణాలు శ్రీకృష్ణ నామస్మరణలు, భజనలు, భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. భగవద్గీతలో శ్రీకృష్ణుడు బోధించిన జీవన విలువలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని అన్నారు. ప్రేమ, సేవాభావం, పరస్పర గౌరవం వంటి విలువలను పెంపొందించే పండుగలు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కౌన్సిలర్లు నారాయణదాసు, మన్నె రాఘవేంద్ర, సంపత్, సంగన్నగారి గోపాల్, సందీప్ గౌడ్, దస్తగిరి, నాయకులు రవి, శ్రీను, మెట్టు రాజు, భరత్, అత్తర్, సాయి, ఉత్సవ నిర్వాహకులు, భక్తులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చర్చి అభివృద్ధి పనులకు మంత్రి హామీ



**రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 4 (క్రైమ్ మిర్రర్):** జపాన్ పర్యటన ముగించుకుని వచ్చిన మంత్రి వివేక్ వెంకటస్వామిని రామకృష్ణాపూర్ సీఎస్ఐ చర్చి కమిటీ సభ్యులు శుక్రవారం మందమర్రి బీ1 క్యాంపు కార్యాలయంలో కలిసి సన్మానించారు. కమిటీ సభ్యులు డొలకల డేవిడ్, మామిడూరి శరత్‌బాబు, బోడ ప్రభుదయాళ్, పుట్టపాక నిరూపన్ మంత్రిని కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ యూనియన్ బ్యాంకు నుంచి సీఎస్ఐ చర్చి వరకు కాంక్రీట్ రోడ్డు నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే క్రైస్తవ సమాజానికి కేటాయించిన సమాధుల స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణంతోపాటు నీటి వసతి కోసం బోర్‌వెల్ ఏర్పాటు చేయాలని మరో వినతిపత్రం సమర్పించారు. వినతులను స్వీకరించిన మంత్రి సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కమిటీ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# అహింసా భావనను విస్తృతం చేయడమే లక్ష్యం..
# 'జాతీయ అహింసా ధ్యాన మహాసభలు'

**అక్టోబర్ 1 నుంచి 5 వరకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఐదు రోజుల పాటు సభలు**

**ధ్యానం, అహింస, శాకాహారంపై విస్తృత అవగాహన కల్పించేందుకు మహాసభలు**

**వివరాలు వెల్లడిస్తూ నిర్వాహకుల ప్రెస్ మీట్..రోజా రమణి, ఫైట్ మాస్టర్స్ రామ్-లక్ష్మణ్ హాజరు**

హైదరాబాద్: అహింసా భావనను సమాజంలో విస్తృతంగా పెంపొందించడంతో పాటు జీవుల పట్ల కరుణ, దయ, శాకాహారం, ధ్యానం ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 'జాతీయ అహింసా ధ్యాన మహాసభలు' నిర్వహిస్తున్నట్లు నేషనల్ వెజిటేరియన్ మూవ్‌మెంట్ ఫౌండర్ ఆచార్య శ్రీనివాస్ తెలిపారు. పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూవ్‌మెంట్, నేషనల్ వెజిటేరియన్ మూవ్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 1 నుంచి 5వ తేదీ వరకు హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఐదు రోజుల పాటు ఈ మహాసభలు జరగనున్నాయి. ఈ మహాసభలకు సంబంధించిన ముందస్తు మీడియా సమావేశం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు. ప్రముఖ సీనియర్ నటి రోజా రమణి, సినీ రంగానికి చెందిన ప్రముఖ ఫైట్ మాస్టర్స్ రామ్--లక్ష్మణ్ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నేషనల్ వెజిటేరియన్ మూవ్‌మెంట్ ఫౌండర్ ఆచార్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 'జాతీయ అహింసా ధ్యాన మహాసభలు' లోగో, బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ప్రముఖ నటుడు ఉపేంద్ర, బాబా రాందేవ్, మేనకా గాంధీ తదితర ప్రముఖులు ఇటీవల లోగో ఆవిష్కరించిన దృశ్యాలను ఈ సమావేశంలో ప్రదర్శించారు.

**'అహింసా కుంభమేళా'గా నిర్వహిస్తున్నాం**

ఆచార్య శ్రీనివాస్ మాట్లాడుతూ.. హింస జరగకూడదనే, జంతువులను చంపకూడదనే భావనతో హైదరాబాద్‌లో 'అహింసా కుంభమేళా'ను నిర్వహిస్తున్నామని తెలిపారు. మాంసాహారం మానవ జాతికి పట్టిన పీడగా ఆయన అభివర్ణించారు. మానవాళిలో అహింస, శాకాహారంపై విస్తృత ప్రచారం చేయడంతో పాటు జీవుల పట్ల దయ, కరుణను పెంపొందించడం ఈ మహాసభల ప్రధాన ఉద్దేశమన్నారు. ధ్యానం, అహింస, శాకాహారం ద్వారా ఆరోగ్యకరమైన, ప్రశాంతమైన జీవన విధానాన్ని ప్రజల్లో



ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమాజంలో అహింసా భావనను మరింత బలోపేతం చేయడంతో పాటు శాకాహారం ప్రాధాన్యతను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు ప్రముఖ నటుడు ఉపేంద్ర, బాబా రాందేవ్, మేనకా గాంధీ తదితర ప్రముఖులు హాజరు కానున్నట్లు ఆచార్య శ్రీనివాస్ వెల్లడించారు.

**'శ్రీనివాస్ దంపతులు వండర్ కపుల్'**

ప్రముఖ సీనియర్ నటి రోజా రమణి మాట్లాడుతూ.. ఆచార్య శ్రీనివాస్‌తో పరిచయం ఏర్పడిన తర్వాత పత్రీజీ నిర్వహించిన సభలకు తాను వెళ్లానని, ఆ కార్యక్రమాలకు భారీగా ప్రజలు హాజరయ్యేవారని గుర్తుచేశారు. ఆచార్య శ్రీనివాస్, ఆయన సతీమణి కలిసి ఈ ఉద్యమాన్ని ఉధృతంగా ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. ఈ దంపతులను తాను 'వండర్ కపుల్' అని పిలుస్తానని రోజా రమణి అన్నారు. ఆచార్య శ్రీనివాస్ సంకల్పం ఎంతో గొప్పదని, మూగజీవుల ఆశీస్సులు ఆయన దంపతులపై ఉన్నాయని పేర్కొన్నారు. అందుకే ప్రజలు ఈ ఉద్యమానికి ఇంత అద్భుతంగా స్పందిస్తూ సభలకు హాజరవుతున్నారని చెప్పారు. ధ్యానం, శాకాహారం మనిషి శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ జీవుల పట్ల కరుణ, దయ కలిగి ఉండాలని, అహింసను జీవన విధానంగా అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాను ఉపయోగించుకుని ప్రతి ఒక్కరూ అహింస, శాకాహారం, జీవకరుణ వంటి అంశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని రోజా రమణి కోరారు. అక్టోబర్ 1 నుంచి 5 వరకు జరిగే ఐదు రోజుల మహాసభలకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

**ఆరోగ్యకరమైన జీవనశైలికి ధ్యానం, శాకాహారం**


ఫైట్ మాస్టర్స్ రామ్--లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఆచార్య శ్రీనివాస్ ప్రారంభించిన ఈ సంకల్పం ఎంతో గొప్పదని, దీనికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని అన్నారు. ప్రస్తుత కాలంలో షుగర్, బీపీ వంటి అనేక రకాల ఆరోగ్య సమస్యలు సాధారణమైపోతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపే దిశగా ఈ కార్యక్రమం ఒక మంచి యజ్ఞం వంటిదని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు మానసిక ప్రశాంతత కోసం ధ్యానం, శాకాహారం ఎంతో ఉపయోగకరమని చెప్పారు. సమాజంలో అహింస, జీవకరుణ, శాకాహారంపై మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఐదు రోజుల పాటు జరిగే మహాసభలకు ప్రజలంతా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రెస్‌మీట్‌లో పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూవ్‌మెంట్, నేషనల్ వెజిటేరియన్ మూవ్‌మెంట్ ప్రతినిధులు, సభ్యులు, నిర్వాహకులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. రాబోయే 'జాతీయ అహింసా ధ్యాన మహాసభలు'ను విజయవంతం చేసేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అక్టోబర్ 1 నుంచి 5వ తేదీ వరకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఐదు రోజుల పాటు జరిగే ఈ మహాసభల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అహింస, జీవకరుణ, ధ్యానం, శాకాహారం సందేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ వెజిటేరియన్ మూవ్‌మెంట్ ఫౌండర్ ఆచార్య శ్రీనివాస్‌తో పాటు సురేందర్ బండారి, సంబశివ రావు, సునీత, గీత యాదవ్, సంగీత బాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన గడ్డమీది బాలరాజు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 04 (క్రైమ్ మిర్రర్) :** మేడ్చల్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా జగద్గిరిగుట్ట లోని సంస్కృతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డమీది బాలరాజు ఎంపికయ్యారు. ఉపాధ్యాయదినోత్సవ సందర్భంగా శనివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించనున్న కార్యక్రమంలో ఆయనను జిల్లా కలెక్టర్ సత్కరిస్తారు. 1999లో డిగ్రీ పూర్తి చేసిన వెంటనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని బౌరంపేట ఉన్నత పాఠశాలలో విద్యావాలంటర్ గా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ లో ఎంఎస్సి బోటనీ, బిఎడ్ పూర్తి చేశారు. కూకట్ పల్లి లో ఓ ప్రయివేట్ కాలేజీ లో బోటనీ లెక్చరర్ గా పనిచేశారు. అనంతరం బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అత్యుత్తమ విద్యను అందించాలన్న లక్ష్యంతో జగద్గిరిగుట్ట రాజీవ్ గృహ కల్ప, కూన మహాలక్ష్మి నగర్ ప్రాంతం లో సంస్కృతి పాఠశాలను నెలకొల్పాడు. సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం అధికంగా ఉండే ఈ ప్రాంతం లో వారి పిల్లలకు తక్కువ ఫీజులకే విద్యను అందిస్తున్నాడు. అదే ప్రాంతం లో పలువురు నిరుద్యోగులకు ఉపాధిని కలిపించి ఆదర్శంగా నిలిచాడు. పాఠశాల ద్వారా పిల్లలకు విద్యను అందించడమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టారు. అంగన్వాడీ పిల్లలకు ఎప్పటికి అప్పుడు చేయూతనిస్తూ కుర్చీలను, వంట సామాగ్రిని అందజేసే కార్యక్రమం చేపట్టారు. సామాజిక బాధ్యతగా రాజీవ్ గృహకల్ప, కూన మహాలక్ష్మి నగర్ లలో ప్రతి ఏడాది ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి తన సేవా దృక్పథం చాటుకుంటున్నారు. ఈ క్రమంలో 2026 జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం తో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల పిల్లలకు ఉత్తమ విద్యను అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

## ఎస్ పిటియు జర్నలిజం విద్యార్థుల గురుదక్షిణ పుస్తకావిష్కరణ నేడు..




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 04 (క్రైమ్ మిర్రర్) :** సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో రూపొందిన గురుదక్షిణ కవితా సంకలనం పుస్తకావిష్కరణ సభ నేడు జరగనుంది. తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 60 మంది కవులు ఈ కవితా సంకలనంలో భాగస్వాములు అయ్యారు. గురువుల విశిష్టతను తెలియజేస్తూ అద్భుత కవితలను ఆవిష్కరించారు. అంజిబాబు ఫౌండేషన్ సహకారంతో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ బాచుపల్లి క్యాంపస్ లో ఈ పుస్తకావిష్కరణ జరగనుంది. వర్సిటీ వీసీ వెల్దండ నిత్యానందరావు విశిష్ట అతిథిగా విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు, జర్నలిజం విభాగాధిపతి బిహెచ్. పద్మప్రియ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. కొండూరి కోటిబాబు, నాగుల అంజిబాబు, ఎస్. కళ్యాణ్ దాస్ ఈ కవితా సంకలనానికి సంపాదకులుగా వ్యవహరించారు. పుస్తకావిష్కరణకు ముందు గురుపూజోత్సవం సందర్భంగా జర్నలిజం అధ్యాపకులను విద్యార్థులు ఈ సందర్భంగా సత్కరించనున్నారు.



## సబ్బండ వర్గాల నాయకుడు కొర్వి కృష్ణస్వామి

**మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ నీలం మధు ముదిరాజ్**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 04:** హైదరాబాద్ మాజీ మేయర్, స్వాతంత్ర్య సమరయోధుడు కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బాటలు వేసిన మహనీయుడని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ నీలం మధు ముదిరాజ్ కొనియాడారు. శుక్రవారం కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి సందర్భంగా చిట్కుల్‌లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ... కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ కేవలం రాజకీయ నాయకుడే కాకుండా గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, పాత్రికేయుడు, విద్యావేత్తగా బహుముఖ ప్రజ్ఞాశీలిగా రాణించారని గుర్తుచేశారు. హైదరాబాద్ నగర మేయర్‌గా ఆయన అందించిన సేవలు, దూరదృష్టితో రూపొందించిన 'హైదరాబాద్ మాస్టర్ ప్లాన్' నేటికీ ఆదర్శంగా నిలిచిందన్నారు. నిరంతరం బహుజనుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడిన ఆ మహనీయుడి ఆశయాలను మనమంతా స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సబ్బండ వర్గాలు కలిసికట్టుగా ఉద్యమించి బలపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## రెడీమిక్స్ కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 04 (క్రైమ్ మిర్రర్):** గచ్చిబౌలి ఇండస్ట్రీ ఏరియా లో రెడీమిక్స్ కంపెనీలో కార్మికుడు దిగంబర్ గత రెండు సంవత్సరాల నుంచి పనిచేయడం జరుగుతుంది.కార్మికునికి రెండు నెలల వేతనం ఇవ్వకుండా రెడీమిక్స్ కంపెనీ ఓనర్ ఇబ్బంది పెట్టడం జరిగింది. రెడీమిక్స్ ఆ కార్మికునికి గత రెండు నెలల వేతనం మొత్తం మూడు నెలల, వేత్తనం రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ కార్మికుడు దిగంబర్ నీ ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, ఆ కార్మికునికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి కార్మికునికి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు.ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన,రెడీమిక్స్ కంపెనీ వద్దకు వెళ్లి కార్మికునికి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, రెండు నెలల వేతనం ఇప్పించడం జరిగింది.కార్మికుడు దిగంబర్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి రోజుల ప్రజా పాలన పూర్తి కుల్కచర్ల మండల కేంద్రంలో భారీ ర్యాలీ



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరిగి శాసనసభ్యులు, టీపిసిసి ట్రైనింగ్ కమిటీ చైర్మన్,టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ ప్రజా పాలన 1000 రోజుల పాలనలో భాగంగా కుల్కచర్ల మండల కేంద్రంలో పెద్ద ఎత్తున చిన్న గేట్ నుండి పెద్ద గేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ గారు, బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ఆధ్వర్యంలో భారీ బైకు ర్యాలి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి,రవి,కుల్కచర్ల మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, సర్పంచులు, గడ్డం వెంకటయ్య, రాంరెడ్డిపల్లి సర్పంచ్ నర్సింలు, కార్యకర్తలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కొమ్ము శ్రీనివాస్ భీంబాస్కర్, భర్తని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గండిపేట మండలంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీల నిర్మాణ ప్రక్రియలో భాగంగా గండిపేట మండల నూతన కమిటీ సమావేశం నిర్వహించారు. మంచిరేవులలోని ఏఎస్ గార్డెన్స్‌లో ఎమ్మార్పీఎస్ గండిపేట మండల ఇన్‌చార్జి పుట్లగారి గణేష్ మాదిగ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ జాతి హక్కులు, భవిష్యత్తు కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పరిణామాలు, భవిష్యత్తు ఉద్యమ లక్ష్యాలు, నాయకుల కర్తవ్యాలు, మందకృష్ణ మాదిగ సందేశాన్ని నాయకులు, కార్యకర్తలకు వివరించారు. మాదిగ జాతి భవిష్యత్తు కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. చదువుకున్న యువతరం ఉద్యమ నాయకత్వ బాధ్యతలు స్వీకరించి ఎమ్మార్పీఎస్‌ను



మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో నూతన కమిటీలను ఏర్పాటు చేసి సంస్థాగతంగా శక్తివంతం కావాలని, భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని కోరారు. అనంతరం ఎమ్మార్పీఎస్ గండిపేట మండల నూతన కమిటీతో పాటు ఎంఎస్పీ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు రామేశ్వరం దాసు మాదిగ, అధికార ప్రతినిధి ఏర్పుల నర్సింగరావు మాదిగ, ఉపాధ్యక్షులు రేవోల రజనీకాంత్ మాదిగ, ఎంఎస్పీ మండల మండల అధ్యక్షులు బడుగుల బలరాం మాదిగ, ఇతర కమిటీ బాధ్యతలను కూడా నాయకులు, కార్యకర్తలకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ, పెద్దపులి కృష్ణ మాదిగ, సీనియర్ నాయకులు గోపాల్ మాదిగ, నరేందర్ మాదిగ, బిక్షపతి మాదిగ, గుండు మల్లప్ప మాదిగ, యాదవురావు మాదిగతో పాటు వివిధ గ్రామాల బాధ్యులు రత్నం మాదిగ, శంకర్ మాదిగ, ఉదయ్ మాదిగ, క్రాంతి మాదిగ, రవికుమార్ మాదిగ, చంటి మాదిగ, రాకేష్ మాదిగ, జయరాజ్ మాదిగ, శేఖర్ మాదిగ, ప్రకాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం..

## ప్రజల తరపున బీఆర్ఎస్ పోరుబాట.. వృద్ధులు, వికలాంగులు, మహిళలతో దుర్గానగర్ చౌరస్తాలో వంటావార్పు





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దుర్గానగర్ చౌరస్తాలో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. వృద్ధులు, వికలాంగులు, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేశ్, గుమ్మడి కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయలేదని కార్తీక్‌రెడ్డి ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పి ప్రభుత్వం మాట తప్పిందన్నారు. అలాగే కేసీఆర్ కిట్ పథకం, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి సంక్షేమ పథకాల అమలుపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ఎన్నికల సమయంలో మహిళలకు తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని చెప్పి ఆ హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తుందని కార్తీక్‌రెడ్డి తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో జాప్యం కారణంగా వృద్ధులు, మహిళలు, పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. దుర్గానగర్ చౌరస్తాలో నిర్వహించిన వంటావార్పు కార్యక్రమం సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ హామీల అమలుపై నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోలాన్ సుభాష్ రెడ్డి , రమేష్ ముదిరాజ్ , ముక్కి చందా , నోముల రాము యాదవ్ , రాజేష్ యాదవ్ , మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన అధ్యక్షులు అక్కెం రాఘవేందర్ యాదవ్ , ప్రేమ్ గౌడ్ , కొనమొల్ల శ్రీనివాస్ , మంచర్ల మోహన్ రావు , శశి కుమార్ , సలీం , మైసి రెడ్డి , జహీర్ ఖాన్ , జీవన్ దాస్ , ప్రవీణ్ , సూర్యం , ఈర్లపల్లి ప్రవీణ్ , కొంపల్లి జగదీష్ నేత , చిన్న , వెంకటరమణ , రవీందర్, ముఖేష్ , యాదయ్య , దుర్గేష్ , ఏర్వసరిత మహేష్ నేత, అరుణ రెడ్డి , సుగుణమ్మ , ప్రసన్న , పద్మ , పుష్పమ్మ మరియు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తులసి జర్నల్ హాస్పిటల్ ప్రారంభించిన బిజెపి పార్టీ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద రావు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో తులసి హాస్పిటల్ ను బిజెపి పార్టీ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద రావు నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల్కచర్ల మండల కేంద్రంలో అనీ అంగులతో అన్ని వసతులతో ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని, ఎమర్జెన్సీ విషయంలో చికిత్స అందుబాటులో ఉండాలంటే ఇటువంటి ఆసుపత్రిలో ఉండడం సుభసూచకమని వారు పేర్కొన్నారు.అత్యాధునిక సదుపాయాలతో ఆసుపత్రి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆస్పత్రి యాజమాన్యానికి అభినందించారు. ఆస్పత్రి యజమాన్యం బాబు అంగూర్ రమేష్ నాయకులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల గ్రామ సర్పంచ్ వారువాళ్ళ అంజిలయ్య,బిజెపి పార్టీ దిశా అడ్వైజర్ కమిటీ జిల్లా అధ్యక్షులు కుల్కచర్ల మాజీ సర్పంచ్ జానకి రామ్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మృగ్య హరికృష్ణ గాదె మైపాల్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కేబి రాజు, సారా శ్రీనివాస్, బోయిని మొగులయ్య, జెట్టిగల్ల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు నియమితులైన ఇంగువ రామకృష్ణ..

### హర్షం వ్యక్తం చేసిన. బిజెపి నేతలు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భారతీయ జనత పార్టీ నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి గ్రామానికి చెందిన ఇంగువ రామకృష్ణ కి అఖిలభారత బ్రాహ్మణ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేయడం పట్ల భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండలం కమిటీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూవ మోర్చా ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్, మరియు దళిత మోర్చా ఖమ్మం జిల్లా కార్యదర్శి కొమరబత్తిని వెంకన్న, హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమానికి బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు గోవిందరావు బాజా రామకృష్ణ ఉపాధ్యక్షులు పురాణం దివాకర్ కొండ హర్షవర్ధన్ కిసాన్ మోర్చా మండల నాయకులు సూరేపల్లి జ్ఞానరత్న ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు పిట్టల సూరిబాబు బిజెపి సోషల్ మీడియా మండల ఇంచార్జి కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు

## మైలార్‌దేవ్‌పల్లిలో భారీ నగదు చోరీ కేసును చేదించారు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** కాటేదాన్‌లోని హర్ష్ బేకర్స్ బిస్కెట్ కంపెనీలో జరిగిన భారీ నగదు చోరీ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు ఛేదించారు. చోరీకి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అనిల్ నాగోరావు కాంబ్లే(28)ను పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.24,49,500 నగదు, ఒక రెడ్‌మీ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో డీసీపీ ఎస్.శ్రీనివాస్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. ఆగస్టు 31న రాత్రి 7 గంటల సమయంలో హర్ష్ బేకర్స్ బిస్కెట్ కంపెనీ క్యాషియర్ గడ్డం కురుమూర్తి సుమారు రూ. 24--25 లక్షల నగదును కార్యాలయంలోని లాకర్‌లో భద్రపరిచి కార్యాలయానికి తాళం వేసి తాళాలను సెక్యూరిటీ గార్డుకు అప్పగించి వెళ్లారు. మరుసటి రోజు ఉదయం 8 గంటల సమయంలో కార్యాలయానికి చేరుకోగా తలుపులు, అల్మారా, లాకర్ పగులగొట్టిన స్థితిలో కనిపించాయి. లాకర్‌లోని నగదు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు సవాల్‌గా తీసుకుని ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి పలు ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల పుటేజీలను పరిశీలించడంతో పాటు సాంకేతిక ఆధారాలను సేకరించి పలువురు సాక్షులను విచారించారు. చివరకు నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో అనిల్ నాగోరావు కాంబ్లే నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. అతని ఇంటి నుంచి చోరీకి గురైన రూ. 24,49,500 నగదు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌ను డీసీపీ ఎస్.శ్రీనివాస్, చంద్రాయణగుట్ట ఏసీపీ ఎ.సుధాకర్ పర్యవేక్షించగా మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.శ్రీనివాస్, డీఐ మహ్మద్ మక్సూద్ ఆలీ, ఎస్ఐ పి.విశ్వనాథ్, డీఎస్ఐ బి.వెంకటగోపాల్‌తో పాటుసిబ్బంది కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించారు.

## కిస్మత్‌పూర్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




### ఉట్టి కొట్టే కార్యక్రమం, భరతనాట్యం

### కర్రసాము ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణ

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** కిస్మత్‌పూర్‌లోని శివ రామకృష్ణ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. జన్మాష్టమి సందర్భంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్గొనడంతో దేవాలయ ప్రాంగణంలో పండుగ సందడి నెలకొంది. చిన్నారులు కేరింతలు కొడుతూ ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని అలరించారు. శ్రీకృష్ణుడి బాల్య లీలలను గుర్తు చేసేలా నిర్వహించిన ఈ కార్యక్రమం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం, కర్రసాము ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తమ ప్రతిభను చాటిన చిన్నారులను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణం భక్తులు, గ్రామ ప్రజలతో కిటకిటలాడింది. భక్తులు శ్రీకృష్ణుడిని స్మరిస్తూ ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. సంప్రదాయాలు, ఆధ్యాత్మికతకు ప్రాధాన్యమిస్తూ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా శివ రామకృష్ణ దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు కనకమామిడి స్వామి గౌడ్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణ జన్మాష్టమి వంటి పండుగలను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయాలను కాపాడుతూ నిర్వహించడం ద్వారా మన సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను భావితరాలకు అందించవచ్చన్నారు. చిన్నారులను సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం ద్వారా వారికి మన సంప్రదాయాలు, సంస్కృతిపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. వేడుకలను విజయవంతం చేసేందుకు సహకరించిన నిరుడు శేఖర్ ముదిరాజ్, కళా ప్రదర్శనలు అందించిన శ్రీ సిరి కూచిపూడి నాట్య బృందం, కర్రసాము ప్రదర్శనతో ఆకట్టుకున్న ద్వార ఫౌండేషన్ ఫౌండర్ పవన్ సాయితో పాటు గ్రామ ప్రజలు, భక్తులు, చిన్నారులకు దేవాలయ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు మాధవరెడ్డి, కిస్మత్‌పూర్ మాజీ సర్పంచ్ సదానంద్, పవన్ సాయి, సంతోష్ గౌడ్, గిరి గౌడ్, నర్సింగ్ రావు, గణేష్, స్వామి, మల్లేశ్ యాదవ్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, చిన్నారులు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కిస్మత్‌పూర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రతి సంవత్సరం మరింత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీకృష్ణ పరమాత్మ ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



## మైలార్‌దేవ్‌పల్లిలో హత్య కేసు ఛేదింపు

### ముగ్గురు నిందితుల అరెస్ట్

### పాత కక్షలే హత్యకు కారణమని పోలీసుల వెల్లడి

గండిపేట(క్రైమ్ మిర్రర్): మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. డీసీపీ ఎస్.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఆలీనగర్‌కు ఎందిన అబ్దుల్ రవూఫ్ ఆటో డ్రై వర్‌గా పని చేస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన మహ్మద్ జావేద్ అలియాస్ హెక్లా జావేద్ తమ్ముడు సాజిద్ కర్ణాటకలో 2024 మే 19న జరిగిన మృతికి అబ్దుల్ రవూఫ్ కారణమని జావేద్ అనుమానంతో అతనిపై కక్ష పెంచుకున్నాడని తెలిపారు. అంతేకాకుండా మృతుడు తనను, తన సహచరులను బెదిరిస్తూ ఎగతాళి చేసేవాడని, దీంతో అతడిని హత్య చేయాలని మహ్మద్ జావేద్‌తో పాటు అతని సహచరులు మహ్మద్ అబ్దుల్లా, షేక్ ఆరిఫ్‌లు ముగ్గురు కలిసి పథకం వేసినట్లు పోలీసులు తెలిపారు. పథకం ప్రకారం సెప్టెంబర్ 2న రాత్రి సుమారు 11 గంటల సమయంలో అబ్దుల్ రవూఫ్ ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో ముగ్గురు నిందితులు అతడిని అడ్డుకున్నారన్నారు. అనంతరం పెప్పర్ స్ప్రే ఉపయోగించి దాడి చేసి, కత్తులతో పొడిచినట్లు పేర్కొన్నారు. తీవ్ర గాయాలతో రవూఫ్ మృతి చెందడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారన్నారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, రక్తపు మరకలు ఉన్న దుస్తులు, పెప్పర్ స్ప్రే బాటిళ్లను పల్లెచెరువు సమీపంలోని పొదల్లో పడేసినట్లునిందితులు విచారణలో వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. సెప్టెంబర్ 4న ఉదయం సుమారు 4 గంటల సమయంలో కర్ణాటకలోని బసవకళ్యాణ్ వైపు పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న ముగ్గురు నిందితులను ఆరాంఘర్ సమీపంలో పోలీసులు పట్టుకున్నారు. ప్రధాన నిందితుడు మహ్మద్ జావేద్ వద్ద నుంచి మతుడికి చెందిన మొబైల్ ఫోన్‌తో పాటు ఇతర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, ఇతర వస్తువులను పడేసిన ప్రదేశాన్ని నిందితులు పోలీసులకు చూపించినట్లు తెలిపారు. మహ్మద్ జావేద్‌పై హైదరాబాద్‌తో పాటు పరిసర జిల్లాలు, కర్ణాటక ప్రాంతాల్లో నమోదైన సుమారు 180 కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మరో నిందితుడు మహ్మద్ ఆరిఫ్‌పై మూడుకేసులు, మహ్మద్ అబ్దుల్లాపై ఒక కేసు ఉన్నట్ల దర్యాప్తులో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## శంషాబాద్ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

### పలు పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ జోన్ పరిధిలోని వివిధ పాఠశాలల్లో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు పలు పాఠశాలల్లో శ్రీ కృష్ణుడు, సత్యభామ వేశాలు వేయించి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కుండలో వెన్న తయారు చేయడం ఆ కుండలో ఉన్న వెన్నను చిన్నారి కృష్ణుడు దొంగిలించి తినడం. అది చూసి అతని తల్లి పట్టుకొని మందలించడం లాంటి ప్రదర్శణలు ఆకట్టుకున్నాయి. చాలమంది చిన్నారి విద్యార్థులు శ్రీకృష్ణుడు - సత్యభామ వేశాల్లో పాఠశాలలకు వెల్లిరావడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేవాలయంలో ఉత్సవాలు శ్రీకృష్ణజన్మాష్టమి పండుగ సందర్భంగా శంషాబాద్ జోన్ పరిధిలోని బ్రహ్మణవాడలో గల శ్రీకృష్ణమందిర్ దేవేలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. తెల్లవారు జామునుంచే ప్రత్యేకపూజలు జరిగాయి. శ్రీకృష్ణుడి జన్మాష్టమి సందర్భంగా దోలాహరణ పూజ జరుగుంతుందని దేవాలయ పూజారీ తెలిపారు. ఈ పండుగ సందర్భంగా ఆయా మహిలందరూ తమ తమ ఇండ్ల ముందు భగవంతుడు శ్రీకృష్ణుడు మా ఇంటిలోకి రావాలని పూజలు నిర్వహించి దేవుడు తన చిన్నారిపాదలతో తమ ఇంట్లోకి నడుచుకుంటూ వస్తాడనే నమ్మకంతో సున్నం ముగ్గులు వేసి ఆ ముగ్గు మధ్యలో చిన్ని కృష్ణుడి పాదాలు వేశారు. ఈ ముగ్గులు పలు ఇండ్ల ముందు కనిపించడంతో పండుగ వాతావరణం కనిపించింది.

## నేపాల్ బాధితులకు అండంగా నిలిచిన సోనూసూద్

న్యూఢిల్లీ: ఇటీవల సంభవించిన తీవ్ర వరదలతో అల్లాడుతున్న నేపాల్ ప్రజలను ఆదుకునేందుకు ప్రముఖ నటుడు, రియల్ హీరో సోనూసూద్ రంగంలోకి దిగిన సంగతి తెలిసిందే. బాధితులకు అవసరమైన దుప్పట్లు, ఆహార పదార్థాలు, ఇతర నిత్యావసర సరుకులను భారత్ నుంచి తరలించి, క్షేత్రస్థాయిలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అయితే, సోనూసూద్ నేపాల్ పర్యటనపై ప్రముఖ జర్నలిస్ట్ అజిత్ అంజుమ్ సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించారు. పనులు ఇంకా ప్రారంభం కాకముందే ఆయనను దేవుడిగా చిత్రీకరిస్తూ ప్రచారం చేసుకోవడం కేవలం 'సెల్ఫ్ మార్కెటింగ్' అని ఎక్స్‌లో పోస్ట్ పెట్టడం కలకలం రేపింది. అయితే ఈ ప్రతికూల విమర్శలపై సోనూసూద్ ఎంతో హుందాగా, సానుకూలంగా స్పందించారు. "సోదరా.. మీ మనసు చాలా మంచిది. మీరు నేపాల్‌కు రండి, మనమిద్దరం కలిసి ప్రజలకు అండగా నిలబడి సాయం చేద్దాం" అంటూ రీట్వీట్ చేశారు. ఎలాంటి వివాదాలకు చోటు ఇవ్వకుండా, తనను విమర్శించిన వ్యక్తినే నేరుగా సేవా కార్యక్రమంలో భాగస్వామి కావాలని ఆహ్వానించిన ఆయన తీరు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

# అంగన్వాడీ సెలక్షన్‌లో 'ఇంటర్వ్యూ' ట్విస్ట్..!!

- మెరిట్‌తో పాటు ఇంటర్వ్యూకూ మార్కులు
- మార్కుల కేటాయింపుపై అభ్యర్థుల్లో చర్చ




**క్రైమ్ మిర్రర్, పలిమెల ప్రతినిధి:** అంగన్వాడీ టీచర్, హెల్పర్ పోస్టుల నియామక ప్రక్రియలో ఇంటర్వ్యూకు 10 మార్కులు కేటాయించడంపై అభ్యర్థుల్లో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియల్లోనూ ఇంటర్వ్యూ విధానానికి ప్రాధాన్యం తగ్గుతున్న నేపథ్యంలో.. గ్రామీణ స్థాయిలో ప్రజలకు సేవలందించే అంగన్వాడీ పోస్టుల ఎంపికలో మాత్రం ఇంటర్వ్యూకు మార్కులు కేటాయించడంపై పలువురు అభ్యర్థులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్, హెల్పర్ పోస్టుల నియామక ప్రక్రియ కొనసాగుతోంది. అధికారిక అంగన్వాడీ రిక్రూట్‌మెంట్ పోర్టల్‌లో జిల్లాల వారీగా నోటిఫికేషన్లు, ఖాళీలు, దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన వివరాలు అందుబాటులో ఉన్నాయి.

**ఇంటర్వ్యూకు 10 మార్కులు ఎందుకు?**

అభ్యర్థుల వివరాల ప్రకారం.. ఎంపిక ప్రక్రియలో విద్యార్హతలకు సంబంధించిన మార్కులతో పాటు నిబంధనల ప్రకారం కేటగిరీ/వెయిటేజీ అంశాలను పరిగణనలోకి తీసుకోవడంతో పాటు జిల్లా సెలక్షన్ కమిటీ నిర్వహించే ఇంటర్వ్యూకు 10 మార్కులు కేటాయించినట్లు నియామక వివరాల్లో పేర్కొంటున్నారు. దీంతో ఇంటర్వ్యూ మార్కులు తుది ఎంపికలో ఎంత మేర ప్రభావం చూపుతాయనే అంశంపై అభ్యర్థుల్లో చర్చ మొదలైంది.

**మార్కుల వ్యత్యాసం తక్కువైతే..**

అభ్యర్థుల విద్యార్హతల మార్కుల్లో వ్యత్యాసం స్వల్పంగా ఉన్న సందర్భంలో ఇంటర్వ్యూలో వచ్చే మార్కులు తుది మెరిట్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంటుందా? ఇంటర్వ్యూలో ఒక అభ్యర్థికి ఎక్కువ, మరొకరికి తక్కువ మార్కులు కేటాయించడానికి ఎలాంటి ప్రమాణాలను అనుసరిస్తారు? ఇంటర్వ్యూ మూల్యాంకనానికి నిర్దిష్టమైన విధానం ఉందా? అనే ప్రశ్నలను అభ్యర్థులు లేవనెత్తుతున్నారు.

**పారదర్శకతపై స్పష్టత కోరుతున్న అభ్యర్థులు**

ముఖ్యంగా ఇంటర్వ్యూలో మార్కుల కేటాయింపు ఎలా జరుగుతుంది? అభ్యర్థుల ప్రతిభను ఏ అంశాల ఆధారంగా అంచనా వేస్తారు? ఇంటర్వ్యూ మార్కుల నమోదులో, తుది మెరిట్ జాబితా తయారీలో పారదర్శకతను ఎలా నిర్ధారిస్తారు? గత నియామక ప్రక్రియతో పోలిస్తే ఈసారి ఏమైనా మార్పులు చేశారా? అనే అంశాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని ఆశావహులు కోరుతున్నారు. "ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లోనే ఇంటర్వ్యూ విధానానికి ప్రాధాన్యం తగ్గుతున్నప్పుడు.. అంగన్వాడీ వంటి గ్రామీణ స్థాయి పోస్టులకు ఇంటర్వ్యూకు 10 మార్కులు ఎందుకు?" అని పలువురు అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు. ఇంటర్వ్యూ మార్కుల కేటాయింపుపై స్పష్టమైన మార్గదర్శకాలు, మూల్యాంకన ప్రమాణాలను అధికారులు వెల్లడిస్తే అభ్యర్థుల్లో నెలకొన్న సందేహాలకు తెరపడే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు. అయితే, ఈ నియామక విధానానికి సంబంధించి తుది స్పష్టత సంబంధిత శాఖ అధికారిక నిబంధనలు, ఉత్తర్వుల ఆధారంగానే ఉండాల్సి ఉంటుంది. అధికారులు అధికారికంగా వివరణ ఇస్తే ఈ అంశంపై నెలకొన్న అనుమానాలకు స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



# పాఠశాలల సమీపంలో గుట్కా, పొగాకు విక్రయాలపై పోలీసుల కొరడా

### 5 దుకాణాల యజమానులపై కేసులు నమోదు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి పట్టణంలో పాఠశాలలకు సమీపంలో నిషేధిత గుట్కా, పాన్‌మసాలా, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై శంకర్‌పల్లి పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ జి. రుద్వీర్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఆర్. మంజుల, డబ్ల్యూఎస్ఐపీతో పాటు పెట్రోలింగ్ సిబ్బంది సహకారంతో పట్టణంలోని చెవెళ్ల రోడ్డులో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్, శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల పరిసరాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలోని కిరాణా, టీ, టిఫిన్ దుకాణాలను తనిఖీ చేయగా, ప్రభుత్వ నిషేధిత గుట్కా, సిగరెట్లు, పొగాకు సంబంధిత పాన్‌మసాలా ఉత్పత్తులు లభించాయి. దీంతో వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తులను విక్రయించడం నేరమని తెలిసినప్పటికీ విక్రయాలకు పాల్పడిన ఐదుగురు దుకాణ యజమానులపై చట్టం--2003, బి ఎన్ ఎస్ చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

**ప్రజలు సమాచారం ఇవ్వాలి**

పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలోని కిరాణా, టీ, టిఫిన్ దుకాణాల్లో ఎవరైనా నిషేధిత గుట్కా, పాన్‌మసాలా, సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే ప్రజలు నిర్భయంగా శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగిస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

# మారుతినగర్ కాలనీలో శిథిల విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు

### బీజేపీ నాయకుల వినతికి విద్యుత్ అధికారుల స్పందన



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నంది ముసలాయిగూడ మారుతినగర్ కాలనీలో గత కొంతకాలంగా శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చాలని కోరుతూ బీజేపీ నాయకులు విద్యుత్ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. దీనిపై స్పందించిన విద్యుత్ అధికారులు కొత్త స్తంభాల ఏర్పాటు పనులను చేపట్టారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యపై స్పందించి కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్న విద్యుత్ అధికారులకు మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఏఈ సత్యనారాయణ గౌడ్‌తో పాటు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాబాధ విజయ్ కుమార్, గొరిగే రాజు, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# అత్తాపూర్ ఇస్కాన్ ఆలయంలో వైభవంగా జన్మాష్టమి వేడుకలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్‌లోని ఇస్కాన్ దేవాలయంలో జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణుడి చల్లని దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇస్కాన్ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, భజనలు, హరినామ సంకీర్తనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లారెడ్డి, కొమురయ్య, బొక్క బాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తలారి చిన్న అమరేందర్ రెడ్డి, విజయ్, జిత్తు సింగ్, జయానాథ్ రెడ్డి, రాజు పైలాన్, శశికాంత్ శర్మ, విజయ రాథోడ్, లకన్, బాలకృష్ణ, కిట్టు, సాయికుమార్, వెంకటరెడ్డి, మసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డితో పాటు స్థానిక నాయకులు, యువకులు, ఇస్కాన్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భక్తుల కృష్ణనామ స్మరణ, ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో అత్తాపూర్ ఇస్కాన్ ఆలయం జన్మాష్టమి వేడుకల సందర్భంగా సందడిగా మారింది.

# బీఆర్ఎస్ వేదికపై విభేదాల చర్చ.. నాయకుల ప్రవర్తనపై కార్యకర్తల్లో ఆసక్తి

### కార్తీక్ రెడ్డి నాయకత్వాన్ని సుభాష్ రెడ్డి ప్రశంసిస్తుండగా తోటి నేతల హావభావాలపై చర్చ



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** దుర్గా నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో రాజేంద్రనగర్ బీఆర్ఎస్ రాజకీయ వర్గాల్లో చోటుచేసుకున్న ఓ ఆసక్తికర పరిణామం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నాయకత్వం, పార్టీకి ఆయన అందిస్తున్న సేవలను నేత సుభాష్ రెడ్డి వేదికపై ప్రశంసిస్తున్న సమయంలో పక్కనే ఉన్న కొందరు బీఆర్ఎస్ నాయకుల హావభావాలు, ప్రవర్తనపై కార్యకర్తల్లో చర్చ మొదలైంది. కార్తీక్ రెడ్డి ప్రాధాన్యత, ఆయన నాయకత్వం గురించి సుభాష్ రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలో వేదికపై ఉన్న కొందరు నేతలు అసహనం వ్యక్తం చేసినట్లుగా కనిపించిన హావభావాలు, సైగలు సభకు హాజరైన వారిని ఆకర్షించాయి. దీంతో పార్టీలో నాయకుల మధ్య సమన్వయం, అంతర్గత రాజకీయాలపై కార్యకర్తలు ఆసక్తిగా చర్చించుకుంటున్నట్లు సమాచారం. పార్టీ కార్యక్రమాలు, సమావేశాల్లో నాయకులంతా సమన్వయంతో ముందుకు సాగాల్సి ఉండగా.. ఒకే వేదికపై నాయకుల మధ్య కనిపించిన భిన్నమైన స్పందనలు పలు అనుమానాలకు తావిచ్చాయి. ముఖ్యంగా పార్టీ ఇన్‌చార్జ్ నాయకత్వాన్ని ప్రశంసిస్తున్న సమయంలోనే కొందరు నేతల స్పందన భిన్నంగా కనిపించడంతో బీఆర్ఎస్ వర్గాల్లో చర్చకు దారితీసింది. అయితే, ఈ హావభావాలను బట్టి మాత్రమే నాయకుల మధ్య విభేదాలు ఉన్నాయని నిర్ధారించలేమని, వారి వ్యక్తిగత స్పందనలకు ఇతర కారణాలు కూడా ఉండవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో రాజేంద్రనగర్ బీఆర్ఎస్ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. పార్టీ నాయకత్వంలో సమన్వయం ఉందా? నాయకుల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతోందా? అనే అంశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. రానున్న రోజుల్లో రాజేంద్రనగర్ బీఆర్ఎస్‌లో నాయకుల మధ్య సమన్వయం ఎలా ఉంటుంది, పార్టీ ఇన్‌చార్జ్ కార్తీక్ రెడ్డి నాయకత్వంలో పార్టీ కార్యక్రమాలు ఏ విధంగా కొనసాగుతాయన్నది రాజకీయంగా ఆసక్తికరంగా మారింది.



# శివపురి కాలనీలో భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న కాలనీవాసులు, కమిటీ సభ్యులు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నార్సింగి సర్కిల్ మణికొండ పరిధిలోని శివపురి కాలనీలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడిని భక్తిశ్రద్ధలతో పూజించారు. కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో శివపురి కాలనీ కమిటీ ప్రెసిడెంట్ ఓర్సు మధు, జనరల్ సెక్రెటరీ డి. నాగిరెడ్డితో పాటు కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కోకాపేట్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి పూజలు

### శ్రీ మల్లికార్జున యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** కోకాపేట్‌లోని శ్రీ మల్లికార్జున యాదవ సంఘంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సాయంకాలం ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు. జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని యాదవ సంఘం సభ్యులు, స్థానికులు కార్యక్రమంలో పాల్గొని శ్రీకృష్ణుడిని భక్తిశ్రద్ధలతో పూజించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో చిక్కిరి బిక్షపతి యాదవ్, అరికె ఆంజనేయులు యాదవ్, దాసరి చంద్రయ్య యాదవ్, దాసరి సాయిలు యాదవ్, మామిళ్ల మహిపాల్ యాదవ్, అరికె రామ్ యాదవ్, దాసరి సుధాకర్ యాదవ్, ఎర్రగుల రాము యాదవ్, మండే శేఖర్ యాదవ్, మండే సురేష్ యాదవ్, అరికె కృష్ణ యాదవ్, దాసరి బిక్షపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శారద విద్యానికేతన్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### శ్రీకృష్ణ, రాధ, గోపికల వేషధారణలో అలరించిన చిన్నారులు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన శారద విద్యానికేతన్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్యాతం అశోక్ యాదవ్, మాజీ ఎంపీటీసీ జల్లి సాయిరాం ముదిరాజ్ హాజరయ్యారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి క్యాతం అశోక్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధన కోసం క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. విద్యతో పాటు చిన్ననాటి నుంచే పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఎదిగి భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల కరస్పాండెంట్ పూర్ణిమా భరత్ కుమార్ మాట్లాడుతూ పిల్లలను సాధ్యమైనంత వరకు సెల్‌ఫోన్లకు దూరంగా పెంచాలని తల్లిదండ్రులకు సూచించారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను చిన్నారులకు తెలియజేయడంతో పాటు శ్రీకృష్ణుడి జీవితంలోని మంచి అంశాలను పిల్లలకు వివరించాలని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ నీరజ విద్యార్థులకు శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యతను వివరించారు. పండుగల వెనుక ఉన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వేడుకల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం ప్రిన్సిపల్ నీరజ సుమారు 200 మంది విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, శ్రీకృష్ణ--రాధ--గోపికల వేషధారణలతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు




# మంచిరేవుల వేణుగోపాలస్వామి ఆలయంలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, ప్రముఖులు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మంచిరేవుల వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, బండ్లగూడ జాగిర్ 123వ డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మంచిరేవుల మాజీ సర్పంచ్ ప్రవీణ్ యాదవ్, లక్ష్మణ్, జెల్లీ వెంకటేష్ యాదవ్, కైరంకొండ వినోద్, శ్రీనివాస్, రాము యాదవ్, మాజీ ఎంపీటీసీ కుమార్ యాదవ్, రాజారామ్ తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ పొన్న రమేష్, వైస్ చైర్మన్ జీడి క్రాంతి ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆలయంలో భక్తులతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్వామివారి ప్రత్యేక పూజల్లో గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కాలనీ స్మశానవాటికలో సమాధుల ధ్వంసం

### దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కాలనీకి సంబంధించిన స్మశానవాటికలో గుర్తు తెలియని వ్యక్తులు కొన్ని సమాధులను ధ్వంసం చేయడం కలకలం రేపింది. స్మశానవాటికలోని సమాధులను ఎవరు ధ్వంసం చేశారు? ఏ కారణంతో ఈ ఘటనకు పాల్పడ్డారనే విషయాలు తెలియాల్సి ఉంది. సమాధులను ధ్వంసం చేసిన ఘటనపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. మృతుల సమాధులను ధ్వంసం చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఘటనకు పాల్పడిన వ్యక్తులను వెంటనే గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆవుల గోపాల్, తెరటి కుమార్, ఆవుల బిక్షపతి, ఆవుల జనార్ధన్, ఆవుల శ్రీధర్, బొల్లు శ్రీనివాస్, ఆవుల స్టీవెన్, అనిల్ కుమార్, సాయి కృష్ణ, నవీన్ తదితరులు శంషాబాద్ ఆర్జీఐ పోలీస్ స్టేషన్‌లో సీఐ, ఎస్ఐలకు ఫిర్యాదు చేశారు. స్మశానవాటికలో సమాధుల ధ్వంసానికి పాల్పడిన వారిని గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టి, బాధ్యులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, సమీప ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తే నిందితులను గుర్తించే అవకాశం ఉందని స్థానికులు పేర్కొన్నారు.

# ఎంబీబీఎస్ మెడికల్ సీట్లలో శ్రీ వశిష్ట అద్భుత ఫలితాలు.

### సీహెచ్ వెంకటేష్ ఎంబీబీఎస్



**వనపర్తి సెప్టెంబర్ 4 క్రైమ్ మిర్రర్:** విద్యార్థుల లక్ష్యాలకు అనుభవం కలిగిన అధ్యాపక బృందం తోడైతే అద్భుత విజయాలను సాధించవచ్చని సీహెచ్ వెంకటేష్ అన్నారు. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామంలోని రైతు కుటుంబానికి చెందిన చెవ్వా వెంకటేష్ పట్టుదలతో కష్టపడి చదివి నేడు 2026 భద్రాది కొత్తగూడెంలో ఎంబీబీఎస్ మెడికల్ సీటు సాధించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు సవాళ్లను ఎదుర్కొనేలా లక్ష్యాల వైపు అడుగులు వేయడానికి ప్రేరణ కలిగించిన హైదరాబాద్ శ్రీ వశిష్ఠ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ అండగా నిలిచి స్ఫూర్తినిచ్చిందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల సామర్థ్యాన్ని వెలికి తీసేలా మ్యాథ్స్ కెమిస్ట్రీ ఫిజిక్స్ బయాలజీ వంటి ప్రతి సబ్జెక్ట్ పై క్లాసులతో పాటు ప్రతి రోజు డేలీ ఛాలెంజ్ టెస్ట్ , వీక్లీ రిటెన్షన్ టెస్ట్ , ప్రతి రెండు వారాలకు ఒక్కసారి క్యుమిలేటివ్ పరీక్షల తోపాటు పూర్తి ప్రతి నెల రిటెన్షన్ టెస్ట్ అలాగే ప్రతి మూడు నెలలకు ఒక్కసారి అన్ని పరీక్ష తరగతులను కలిపి విద్యార్థుల సబ్జెక్ట్ వారిగా ఉన్న డౌట్స్ క్లియర్ చేస్తూ పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఇలా ఐదు దశలుగా పరీక్షలు నిర్వహించి విద్యార్థులను పరిపూర్ణంగా తీర్చిదిదుతారని తెలిపారు. సాధించాలనే తపన తాపత్ర్యం తోపాటు అనేక చిన్న చర్యలు ఒక సుదీర్ఘ ప్రక్రియ యొక్క ఫలితం విజన్ ను పూర్తి చేస్తుందని అన్నారు. పరిస్థితులు ఎలా ఉన్నా, మన లక్ష్యం పెద్దదిగా ఉండాలని.. ఈరోజు మీరు పడే కష్టం రేపు మీకు ఇంజనీరింగ్ లేదా డాక్టర్ వంటి తెల్లకోటు రూపంలో రాబోతుందని గుర్తు చేశారు. రోజుకు ఎంత చదివామన్నదికంటే ప్రతిరోజూ చదవడం ముఖ్యమని..తప్పులు వస్తే నిరాశ చెందకుండా ప్రతి తప్పు మీకు ఒక కొత్త పాఠం నేర్పుతుందనీ తేలుకోవాలన్నారు. ఈరోజు కష్టపడి చదివితే రేపు మన తల్లిదండ్రులు గర్వంగా 'మా బిడ్డ డాక్టర్ లేదా ఇంజనీర్ అని చెప్పే రోజు వస్తుందనీ కల కనండి...కష్టపడండి...సాధించే వరకు ఆగకండదన్నారు.

# సీఐఎస్--2026లో భాగంగా సీబీఐటీలో ప్రీ--కాన్ఫరెన్స్ వర్క్‌షాప్

## ఉత్తమ పరిశోధనా పత్రానికి టీకేఆర్ కళాశాల విద్యార్థిని తోడుపునూరి ఆశ్రితకు అవార్డు



గండిపేట(క్రైమ్ మిర్రర్): చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ), హైదరాబాద్‌లో 7వ కాంగ్రెస్ ఆన్ ఇంటెలిజెంట్ సిస్టమ్స్ (సిఐఎస్--2026)లో భాగంగా ప్రీ--కాన్ఫరెన్స్ వర్క్‌షాప్‌ను సెప్టెంబర్ 4న విజయవంతంగా నిర్వహించారు. సీబీఐటీ, ఎన్ఐటీ వరంగల్ మధ్య కొనసాగుతున్న విద్యా సహకారంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటెలిజెంట్ సిస్టమ్స్ రంగంలో నూతన ఆలోచనలు, పరిశోధనా ఫలితాల మార్పిడి, నిపుణులతో చర్చలు, సాంకేతిక పేపర్ ప్రజెంటేషన్లకు ఈ వర్క్‌షాప్ వేదికగా నిలిచింది. రిజిస్ట్రేషన్ అనంతరం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీబీఐటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు స్వాగత ప్రసంగం చేశారు. సంస్థ చేపడుతున్న విద్యా, పరిశోధనా కార్యక్రమాలను వివరించారు. సీబీఐటీ అడ్వైజర్--ఐఐసీ ప్రొఫెసర్ వి. బార్లా, ఎన్ఐటీ వరంగల్--సీబీఐటీ విద్యా సహకారాన్ని వివరించగా, అసోసియేట్ డైరెక్టర్--ఆర్అండ్‌డీ డా. టి. సుధాకర్ బాబు వర్క్‌షాప్ ఉద్దేశాలను వివరించారు. ఎన్ఐటీ వరంగల్ సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ రష్మి రంజన్ రౌత్ 7వ కాంగ్రెస్ ఆన్ ఇంటెలిజెంట్ సిస్టమ్స్ వివరాలను వెల్లడించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐఐటీ హైదరాబాద్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం డిస్టింగ్విష్డ్ ప్రొఫెసర్ డా. బయ్యా యెగ్ననారాయణ విజయం, అల్గారిథమ్‌ల మధ్య ఉన్న సంబంధాన్ని వివరించారు. అనుభవం, ప్రయోగాలు, నిరంతర అభ్యాసం, పరిస్థితులకు అనుగుణంగా మారడం ద్వారా సాధించిన విజయాలను క్రమబద్ధమైన విధానాలుగా రూపొందించవచ్చని తెలిపారు. అయితే ప్రతి సందర్భంలోనూ ఒకే విధానాన్ని అనుసరించడం ద్వారా విజయం సాధించడం సాధ్యం కాదని, మానవ నిర్ణయ సామర్థ్యం, సృజనాత్మకత, సందర్భానుసారమైన అవగాహన కీలకమని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌లో "వైద్య సైబర్-భౌతిక వ్యవస్థలలోని మేధో వ్యవస్థలు" అంశంపై సాంకేతిక పరిశోధనా పత్రాల ప్రజెంటేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా టీకేఆర్ కళాశాల నుంచి పాల్గొన్న తోడుపునూరి ఆశ్రిత సమర్పించిన పరిశోధనా పత్రానికి ఉత్తమ పత్ర సమర్పణ అవార్డు లభించింది. అనంతరం ఐడీఆర్‌బీటీ హైదరాబాద్‌కు చెందిన డా. పి. శ్యామ్‌కుమార్ కీలక ప్రసంగం అందించగా, ఎన్ఐటీ వరంగల్ సీఎస్ఈ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎర్నెస్ట్ పాల్ ఇజ్జినా ట్యుటోరియల్ సెషన్ నిర్వహించారు. కార్యక్రమంలో అతిథులను సన్మానించడంతో పాటు బెస్ట్ పేపర్ అవార్డును ప్రదానం చేశారు. సీబీఐటీ అసిస్టెంట్ డైరెక్టర్--ఐఐసీ డా. ఎస్. శివ ప్రియాంక కృతజ్ఞతలు తెలిపారు. పరిశోధన, ఆవిష్కరణలు, విద్యా సంస్థల మధ్య సహకారం, అంతరశాఖల జ్ఞాన మార్పిడికి ఈ ప్రీ--కాన్ఫరెన్స్ వర్క్‌షాప్ దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు. 7వ కాంగ్రెస్ ఆన్ ఇంటెలిజెంట్ సిస్టమ్స్‌లో పరిశోధకులు, విద్యావేత్తలు, సాంకేతిక నిపుణులు పాల్గొని ఇంటెలిజెంట్ సిస్టమ్స్‌లో సమకాలీన అభివృద్ధులు, వాటి అనువర్తనాలపై చర్చించనున్నారు.

# మణికొండ, నెక్నాంపూర్‌లో బీఆర్ఎస్ నేతల పర్యటన

### గత సంక్షేమ పథకాల అమలుపై ప్రజలను అడిగిన నాయకులు..

### కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా? ప్రస్తుతం వాటి పరిస్థితి ఎలా ఉంది? అనే అంశాలపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మణికొండ, నెక్నాంపూర్ మున్సిపల్ డివిజన్లలో శుక్రవారం పర్యటించారు. పాషా కాలనీ, గోల్కొండ కోహినూర్ కాలనీ, బాపు హిల్స్, శివాజీనగర్, మణికొండ క్వార్టర్స్ ప్రాంతాల్లో ప్రజలను కలిసి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత-గీత కార్మికులు, ఎయిడ్స్ బాధితులకు ఆసరా పింఛన్లు, వికలాంగులకు ప్రత్యేక పింఛన్లు అందించామని బీఆర్ఎస్ నాయకులు గుర్తుచేశారు. అలాగే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, దళితబంధు, బీసీబంధు వంటి పథకాల ద్వారా పేద, బలహీన వర్గాలకు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం కేసీఆర్ కిట్, ఆరోగ్యలక్ష్మి, న్యూట్రిషన్ కిట్లు, గర్భిణులకు పోషకాహార కార్యక్రమాలు అమలు చేశామని, రాష్ట్రవ్యాప్తంగా కంటి వెలుగు ద్వారా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందించామని నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 1000 రోజులు పూర్తవుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు అధికారాన్ని అప్పగించారని, అయితే అనేక సంక్షేమ పథకాల విషయంలో ప్రజలకు నిరాశే మిగిలిందని ఆరోపించారు. పర్యటనలో భాగంగా పలువురు పారిశుద్ధ్య సిబ్బందితో కూడా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. జీతాలు సకాలంలో అందడం లేదని కొంతమంది సిబ్బంది తమ సమస్యలను వివరించినట్లు నాయకులు తెలిపారు. కొందరికి ఒక నెల, మరికొందరికి రెండు, మూడు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలు, స్థానిక సమస్యలపై క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకే ఈ పర్యటన చేపట్టినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. మణికొండ, నెక్నాంపూర్ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను గుర్తించి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సంక్షేమ పథకాల అమలుపై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న సంక్షేమ ప్రయోజనాలను అర్హులైన లబ్ధిదారులకు అందించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ డివిజన్ అధ్యక్షులు సీతారాం దులిపాల, గుట్ట మీది నరేందర్, షేక్ మహమ్మద్ అరీఫ్, అందే లక్ష్మణరావు, సుమనలిని, శ్రీకాంత్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# అత్తాపూర్ ఇస్కాన్ టెంపుల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ అత్తాపూర్‌లోని ఇస్కాన్ టెంపుల్‌లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకృష్ణుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని శ్రీకృష్ణుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితం ధర్మం, సత్యం, కర్తవ్యనిష్ఠ, మానవతా విలువలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. భగవద్గీత ద్వారా శ్రీకృష్ణుడు అందించిన సందేశాలు నేటి సమాజానికి కూడా ఎంతో మార్గదర్శకంగా ఉన్నాయని తెలిపారు. కృష్ణాష్టమి పర్వదినాన్ని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మంత్రులు ఆకాంక్షించారు. శ్రీకృష్ణుడి బోధనలు, ధర్మమార్గం, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని సూచించారు. ఆలయంలో జరిగిన వేడుకలతో అత్తాపూర్ ప్రాంతంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

# సూర్య గిరి ఎల్లమ్మ ఆలయంలో చోరీ చేసిన దొంగల ఆటకట్టు...

### హుండీతో పాటు 90 తులాల వెండి, రూ.12,120 స్వాధీనం - 17 కేసుల ముఠా గుట్టు రట్టు

### సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ చోరీలో తండ్రీ కొడుకుల అరెస్ట్

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల గ్రామంలోని సూర్యగిరి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో జరిగిన హుండీ చోరీ కేసును ఆదిభట్ల పోలీసులు ఛేదించారు. ఈ కేసులో తండ్రీ కొడుకులతో సహా ఇద్దరిని అరెస్ట్ చేసి, దొంగిలించిన హుండీతో పాటు 90 తులాల వెండి, నగదును స్వాధీనం చేసుకున్నారు.ఘటన వివరాలు ఇలా..

ఆలయ జూనియర్ అసిస్టెంట్ మీగడ కాశీనాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తేదీ 26/27.08.2026 రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుడి గొలుసు కత్తిరించి లోనికి ప్రవేశించి నగదుతో ఉన్న హుండీని దొంగిలించరని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఆదిభట్ల



పోలీసులు జతీ.చీశీ.696/2026 ఖ/ం 331(4), 305 బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేశారు. ఇన్స్పెక్టర్ ఎస్. రమేష్ పర్యవేక్షణలో ఎస్ ఐ ఎన్.నోయల్ రాజ్ దర్యాప్తు చేపట్టారు. సి సి కెమెరాలను పరిశీలించగా 27.08.2026 తెల్లవారుజామున 2.00 గంటలకు ఇద్దరు వ్యక్తులు బైక్ పై వచ్చి హుండీని తీసుకెళ్లినట్లు గుర్తించారు.

**పట్టుబడిన నేరస్తులు**

దర్యాప్తులో భాగంగా 03.09.2026 సాయంత్రం 3.00 గంటలకు బొంగుళూర్ గ్రామం సమీపంలో టి వి ఎస్ ఎక్స్ ఎల్ పై అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారు తండ్రీ కొడుకులు కాగా, విచారణలో నేరం అంగీకరించారు.ఎ-1 కాలీవాల రోహిత్ గతంలో 17 కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో చోరీకి పాల్పడినట్లు ఒప్పుకున్నాడు.

**స్వాధీనం చేసుకున్న సొత్తు**

నిందితుల వద్ద నుంచి దొంగిలించిన హుండీ, నగదు రూ.12,120/-కరిగించిన వెండి కడ్డీలు అంచనా 90 తులాలు, నేరానికి ఉపయోగించిన టి వి ఎస్ ఎక్స్ ఎల్ వాహనం ను స్వాధీనం చేసుకున్నారు. కేసులో మరింత దర్యాప్తు జరుగుతోంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.